

31నే సామాజిక పింఛన్లు



విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జనవరి ఒకటో తేదీన ఇవ్వాల్సిన సామాజిక పింఛన్లను ఈనెల 31వ తేదీనే పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. జిల్లాలో 1,59,277 మంది పింఛనుదారుల కోసం రూ.69.21 కోట్లు విడుదల చేశారు. పింఛన్‌దారులకు అందజేయాల్సిన సొమ్ములు ఈనెల 30వ తేదీ నాటికి సచివాలయ సిబ్బందికి అందజేయనున్నారు.

విశాఖ స్మృతిలో మన్మోహన్‌సింగ్





జాతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న మన్మోహన్‌సింగ్ (ఫైల్ ఫొటో)

ప్రధానిగా మూడుసార్లు నగరానికి...

- 2006లో విశాఖ ఉక్కు విస్తరణ ప్రాజెక్టు జాతికి అంకితం
- 2008లో ఏయూలో నిర్వహించిన 95వ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌కు హాజరు
- 2009లో న్యూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్‌ను ప్రారంభించేందుకు సతీసమేతంగా రాక
- ఆయన మరణం దేశానికి తీరని లోటని పలువురి సంతాపం

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): విశాఖ వాసుల స్మృతిలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిరస్థాయిగా నిలిచి ఉంటారు. ప్రధానమంత్రి హోదాలో మన్మోహన్‌సింగ్ మూడు పర్యాయాలు విశాఖపట్నం వచ్చారు. రూ.8,692 కోట్లతో చేపట్టిన విశాఖ ఉక్కు కర్మాగారం విస్తరణ ప్రాజెక్టును 2006 మే 20న ఆయన జాతికి అంకితం చేశారు. పోటీ మార్కెట్‌ను తట్టుకుని నిలబడేందుకు ఉక్కు కర్మాగారం సన్నద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కర్మాగారం మరింత పురోభివృద్ధి చెందాలని, అందుకు కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుందని ప్రధాని హోదాలో ఆయన భరోసా ఇచ్చిన విషయాన్ని పలువురు కార్మికులు గుర్తుచేసుకుంటున్నారు. 2008లో రెండోసారి ఆయన నగరానికి వచ్చారు. దేశ శాస్త్ర, సాంకేతిక రంగాలకు దిశానిర్దేశం చేసే 95వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 2008 జనవరి మూడో తేదీన ... మిగతా 6వ పేజీలో

మన్మోహన్ సూచన మేరకు రైతుల ఆత్మహత్యలపై ఏయూ మాజీ వీసీ రొక్కం అధ్యయనం

దేశంలో రైతుల ఆత్మహత్యలు, గ్రామీణ భారతం రుణగ్రస్తంపై అధ్యయనం చేసే బాధ్యతను ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి దివంగత రొక్కం రాధాకృష్ణకు ప్రధాని హోదాలో మన్మోహన్‌సింగ్ అప్పగించారు. ప్రధానిగా 2006లో విదర్భ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా అక్కడ రైతుల దుస్థితిని తెలుసుకున్న మన్మోహన్...తన సహచర మిత్రుడు, ఆర్థికవేత్త రొక్కం రాధాకృష్ణను స్వయంగా ఢిల్లీ పిలిపించి (విశాఖలో రాధాకృష్ణ ఉన్నప్పుడు ప్రధాని కార్యాలయం నుంచి ఒక అధికారి ఫోన్ చేశారు) రుణగ్రస్త గ్రామీణ ప్రాంతాలు, ఆత్మహత్యలపై అధ్యయనం చేయాలని సూచించారు. దీంతో రాధాకృష్ణ తన బృందంతో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, మరికొన్ని ప్రాంతాల్లో పర్యటించి 2007లో కేంద్రానికి నివేదిక పంపారు. నివేదిక రూపకల్పనలో ఏయూ నుంచి కొందరు స్కాలర్లు పనిచేశారని రాధాకృష్ణ బంధువు, నెల్లూరు విక్రం సింహపురి మాజీ వీసీ ఆచార్య రొక్కం సుదర్శనరావు వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన వ్యక్తిగా మన్మోహన్‌సింగ్ ప్రతి భారతీయుడికి గుర్తుండిపోతారంటూ ఆయన మృతికి నివాళులు అర్పించారు.



విశాఖ ఉక్కు విస్తరణ ప్రాజెక్టును జాతికి అంకితమిస్తున్న మన్మోహన్‌సింగ్ (ఫైల్ ఫొటో)

నిబంధనలకు పాతర! అక్రమాల జాతర!!

ఏఎస్ఎన్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణంలో అడుగడుగునా ఉల్లంఘనలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

కప్పరాడలో మూడు ఎకరాల విస్తీర్ణంలో మెగా షాపింగ్ మాల్ నిర్వహిస్తున్న అల్‌క్రమ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ కంపెనీ నిబంధనలు ఏమీ పాటించడం లేదు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టింది. వీటిని గుర్తించి ఏపీఐఐసీ జిలా నోటీసులు ఇస్తుంటే కనీస స్పందన లేదు. భవన నిర్మాణం పూర్తి చేయడానికి ఇచ్చిన మూడేళ్ల గడువు పూర్తయినా దానిని రెన్యువల్ చేసుకోవడం లేదు.



నిబంధనలకు విరుద్ధంగా ఏఎస్ఎన్ మాల్ పనులు

- భూమి వినియోగ మార్పిడికి అనుమతి తీసుకోకుండానే పనులు
- గడువు మీరినా పూర్తికాని నిర్మాణం... రెన్యువల్‌కు ముందుకురాని వైనం
- టాయిలెట్ల నిర్మాణం కోసం ఏపీఐఐసీ భూమి ఆక్రమణ
- నోటీసులు ఇచ్చినా స్పందన శూన్యం
- నెత్తీ నోరు కొట్టుకుంటున్న ఏపీఐఐసీ
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు

పాస్‌పోర్టు సేవా కేంద్రం ఎదురుగా మూడేళ్లుగా ఏఎస్ఎన్ మెగా షాపింగ్ మాల్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి ముందున్న గ్రీన్ బెల్ట్‌ను నాశనం చేసి కలిపేసుకున్న సంగతి తెలిసిందే. ఆ భూమి విలువ సుమారు రూ.20 కోట్ల వరకు ఉన్నా జీవీఎంసీ దానిని నోరెత్తడం లేదు. ఇప్పుడు మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అడ్డగోలు వ్యవహారాలను ప్రశ్నిస్తూ, నిర్మాణాలు ఆపాలని ఎప్పటికప్పుడు ఏపీఐఐసీ జిలా కమిషనర్ కార్యాలయం నోటీసులు జారీ చేస్తోంది. గత మూడేళ్లలో దాదాపు యాభైకి పైగా నోటీసులు ఇచ్చింది. వాటిలో దేనికీ అల్‌క్రమ్ యాజమాన్యం సరైన సమాధానం ఇవ్వలేదు. నిర్మాణాలు ఆపలేదు. ఆక్రమణలు తొలగించలేదు. ఇంత పెద్ద ఎత్తున ఉల్లంఘనలు జరుగుతుంటే..జీవీఎంసీ గానీ, జిల్లా కలెక్టర్ గానీ దీనిపై దృష్టి పెట్టకపోవడం గమనార్హం.



గ్రీన్‌బెల్టులో పనులు

ఇవిగో ఉల్లంఘనలు..

- ఈ భూమి కప్పరాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉంది. పరిశ్రమల కోసం భూమి కేటాయించారు. దానిని అల్‌క్రమ్ యాజమాన్యం కొనుగోలు చేసి, మాల్ నిర్మాణం ప్రారంభించింది. అందుకు భూ వినియోగ మార్పిడి కోసం దరఖాస్తు చేయాలి. తగిన ఫీజులు చెల్లించాలి. కానీ ఇంతవరకూ ఆ పని చేయలేదు. పరిశ్రమలకు ఇచ్చిన స్థలంలో వాణిజ్య భవనం నిర్మిస్తున్నారు. దీనిపై జిలా కమిషనర్ అనేకమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. 2024 మే 15న కూడా మరో నోటీసు ఇచ్చారు.
- ఈ మాల్ నిర్మాణానికి దరఖాస్తు చేసుకుంటే 2021 మార్చి 20న అనుమతి ఇచ్చారు. మూడేళ్లలో పూర్తిచేయాలని గడువు విధించారు. 2024 మార్చి 19 నాటికి పూర్తికావాలి. కానీ ఇంకా సగం కూడా నిర్మించలేదు. దీంతో జిలా కమిషనర్ భవన నిర్మాణ ప్లాన్ రెన్యువల్ చేసుకోవాలని అనేకసార్లు నోటీసులు ఇచ్చారు. కానీ రెన్యువల్ చేసుకోకుండానే నిర్మాణం కొనసాగిస్తున్నారు. పనులు ఆపాల్సిందిగా చెప్పినా పట్టించుకోవడం లేదు. పైగా కొవిడ్-19 నిబంధనల ప్రకారం తనకు అదనపు సమయం 12 నెలలు ఇవ్వాలని కోరారు. అయితే 'కొవిడ్ మినహాయింపు' గడువు ముగిసిన తరువాత ఈ నిర్మాణానికి దరఖాస్తు చేశారని, ఆ నిబంధన వర్తించదని జిలా ... మిగతా 6వ పేజీలో

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

- వచ్చే నెల 5 నుంచి ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టామని వాల్తేరు రైల్వే సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

విశాఖ-పార్వతీపురం-విశాఖ: 08565 నంబరు గల రైలు జనవరి 10 నుంచి 20 వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు విశాఖలో బయలుదేరి మధ్యాహ్నం 12.20 గంటలకు పార్వతీపురం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08566 నంబరుతో మధ్యాహ్నం 12.45 గంటలకు పార్వతీపురంలో బయలుదేరి సాయంత్రం 4 గంటలకు విశాఖ చేరుతుంది.

సికింద్రాబాద్-విశాఖ-సికింద్రాబాద్: 07097 నంబరు గల రైలు జనవరి 5, 12 తేదీల్లో (ప్రతి ఆదివారం) సాయంత్రం 4.35 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6.30 గంటలకు విశాఖ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07098 నంబరుతో జనవరి 6, 13 తేదీల్లో (ప్రతి సోమవారం) రాత్రి 7.50 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11.15 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.

హైదరాబాద్-కటక్-హైదరాబాద్ వయా దువ్వాడ: 07165 నంబరు గల రైలు జనవరి 7, 14, 21 ... మిగతా 6వ పేజీలో

టమాటా ధర తగ్గుముఖం

- రైతు బజార్లలో కిలో రూ.20

గోపాలపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి):



జిల్లాలో టమాటా సీజన్ ప్రారంభం కావడంతో ధర తగ్గుముఖం పట్టింది. ఈ నెల ప్రారంభంలో రైతుబజార్లలో కిలో టమాటా ధర రూ.30 వరకూ ఉండేది. ప్రస్తుతం రూ.20కి వచ్చింది. సాధారణంగా డిసెంబరు నుంచి జిల్లాలో దేశవాళీ టమాటా దిగుబడులు ప్రారంభవుతాయి. అప్పటి నుంచి ఏప్రిల్ నెలాఖరు వరకూ పంట వస్తుంది. దీంతో జనవరి నెల నుంచి ఏప్రిల్ వరకూ టమాటా ధర తక్కువగా ఉంటుంది. కాగా పూర్తిస్థాయిలో పంట రావడం మొదలైతే ధర మరింత తగ్గుతుందని అంటున్నారు.

రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదుల వెల్లువ

ఇప్పటివరకూ 4,666 ఫిర్యాదులు/వినతులు

- పెందుర్తి మండలం నుంచి అత్యధికం
- భూ ఆక్రమణలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీలో జాప్యం, రీసర్వేలో తప్పులు, మ్యుటేషన్లపైనే ఎక్కువగా రాక
- ప్రభుత్వ భూములు, చెరువులకు రక్షణ కల్పించాలని డిమాండ్

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): భూముల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భారీగా ఫిర్యాదులు/వినతులు అందుతున్నాయి. నగరానికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో భూ ఆక్రమణలు, కబ్జాలపై బాధితులు, ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరు కోసం వినతులు వచ్చాయి. అలాగే వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో చోటుచేసుకున్న పొరపాట్లు అంటే... సర్వే నంబరు, పేరు, విస్తీర్ణం తప్పుగా నమోదు కావడం పైనా ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ భూములు, చెరువులు, వాగులు, కొండలు రక్షణకు చర్యలు తీసుకోవాలని, 22-ఎ నుంచి తమ భూములను తొలగించాలని, ఏళ్ల తరబడి సాగుచేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇప్పించాలని మరికొందరు కోరారు.

ఈనెల ఆరో తేదీ నుంచి శుక్రవారం వరకూ 11 మండలాల్లో 100 సదస్సులు నిర్వహించగా 4,666 ఫిర్యాదులు/వినతులు అందాయి. అత్యధికంగా పెందుర్తి మండలం నుంచి 791, చినగదిలిలో 765, పద్మనాభంలో 627, గోపాలపట్నంలో 618, పెదగంట్యాడ నుంచి 58 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో ఇంతవరకు 1,497 పరిష్కరించగా, మరో 3,169 పెండింగ్‌లో ఉన్నాయి. చినగదిలి మండలంలో 543, మహారాణిపేటలో 256 ఫిర్యాదులు పరిష్కరించారు.



నాతయ్యపాలెంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వినతులు స్వీకరిస్తున్న జేసి మయూర్ శశాంక్

- భీమిలి మండలం తాటితూరు గ్రామంలో ఉత్తర రామలింగేశ్వరస్వామి దేవాలయం ఆస్తులు సర్వే నంబర్ 130/2లో ఉన్నాయి. వాటిని 22-ఎ-1సీలో నమోదుచేశారు. ఇదే సర్వే నంబర్‌లో గ్రామానికి చెందిన కొందరు రైతులకు చెందిన 20.44 ఎకరాలు నమోదు కావడంతో క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. రైతుల వినతులపై స్పందించిన అధికారులు జిల్లా స్థాయి కమిటీలో చర్చించి రైతుల భూములను ... మిగతా 6వ పేజీలో

రెవెన్యూ సదస్సుల్లో మండలాల వారీగా శుక్రవారం వరకు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారమైనవి, పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలు...

మండలం	ఫిర్యాదులు	పరిష్కారం	పెండింగ్
భీమునిపట్నం	542	149	393
ఆనందపురం	367	56	311
పద్మనాభం	627	129	498
చినగదిలి	765	543	222
మహారాణిపేట	280	256	24
సీతమ్మధార	150	49	101
గోపాలపట్నం	618	134	484
గాజువాక	357	57	300
పెందుర్తి	791	21	770
ములగాడ	111	93	18
పెదగంట్యాడ	58	10	48
మొత్తం	4,666	1,497	3,169

పీఎఫ్ కోసం ఎదురుచూపు


- అడ్వాన్సుల కోసం వేలాది మంది దరఖాస్తు
- వైసీపీ హయాం నుంచీ పెండింగ్
- కూటమి ప్రభుత్వమైనా స్పందించాలని కోరుతున్న ఉద్యోగులు

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో దాచుకున్న సొమ్ము విత్‌డ్రా చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులకు సంబంధించి పీఎఫ్ చాలా ప్రధానమైనది. సర్వీస్‌లో ఉండగా అవసరాలకు... పిల్లల చదువులు, వివాహాలు, ఇంటి కొనుగోలు, వైద్యం వంటి వాటికోసం పాక్షికంగా కొంత మొత్తం పీఎఫ్ ఖాతా నుంచి తీసుకునే వెసులుబాటు ఉంది. పంచాయతీరాజ్ ఉద్యోగులు అయితే జడ్పీ ద్వారా ఆడిట్‌కు పంపి తరువాత సీఎంఎఫ్ఎస్ ఖాతాకు అప్‌లోడ్ చేస్తారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఖజానా కార్యాలయం నుంచి సీఎంఎఫ్ఎస్ ఖాతాకు అప్‌లోడ్ చేస్తారు.



సాధారణంగా దరఖాస్తు చేసిన రెండు లేదా మూడు నెలల్లో ఉద్యోగుల ఖాతాకు డబ్బులు జమ అవుతాయి. అయితే వైసీపీ హయాం నుంచి ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది. ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు అందిన దరఖాస్తుల్లో సగం వరకూ మాత్రమే క్లియర్ అయ్యాయి. మిగిలిన సగం మందితో పాటు మార్చి నుంచి దరఖాస్తు చేసుకున్న వారికి ఇంతవరకూ సొమ్ములు అందలేదు.

విశాఖ జిల్లాలో వందలాది మంది ఉద్యోగులు పీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరికి సుమారు రూ.65 కోట్ల వరకు రావలసి ఉన్నట్టు ఉద్యోగ సంఘాలు అంచనా వేస్తున్నాయి. ఒక్క జిల్లా పరిషత్ నుంచే 200 మంది ఉద్యోగులకు రూ.ఐదు కోట్ల వరకూ రావలసి ఉందని చెబుతున్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్నవి, ఈ ఏడాది మార్చి నుంచి అందిన దరఖాస్తులకు సంబంధించి ... మిగతా 6వ పేజీలో



ఈపీడీసీఎల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న గుడివాడ అమర్, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మేయర్ హరివెంకటకుమారి, మాజీ ఎమ్మెల్యేలు మళ్ల, చింతలపూడి, నార్త్ వైసీపీ ఇన్‌చార్జి కేకే రాజు ఉన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై వైసీపీ నిరసన

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనూ విద్యుత్ చార్జీలు పెంచిందని ఆరోపిస్తూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. గురద్వార కూడలి నుంచి ర్యాలీగా సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్యాలయానికి చేరుకుని, సీఎండీకి వినతిపత్రం అందజేశారు. - 8లో

అంగన్‌వాడీ కేంద్రాలకు తగ్గిన గుడ్ల సరఫరా!



- ఒక్కో కేంద్రానికి 300 నుంచి 700 వరకూ తక్కువగా సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్
- గడిచిన రెండు నెలలుగా ఇదే పరిస్థితి

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన మేర గుడ్లు సరఫరా కావడం లేదు. ప్రతి కేంద్రానికి కనీసం 300 నుంచి 500 వరకూ తక్కువ వస్తుండడంతో లబ్ధిదారుల్లో కొందరికి గుడ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతోందని అంగన్‌వాడీ కార్యకర్తలు చెబుతున్నారు. ఈ నెల తమ కేంద్రానికి 2,800 గుడ్లు రావాల్సి ఉండగా... 600 తక్కువగా వచ్చాయని నగర పరిధిలోని ఒక సెంటర్‌లో టీచర్ చెప్పారు. జిల్లాలోని 776 అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని చెబుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా యాప్‌లో సిబ్బంది ... మిగతా 6వ పేజీలో





గోదాదేవికి 12వ పాశురం విన్నపం

సింహాచలం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరువీధి వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామి వారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తిని గోదాదేవిగా శోభాయమానంగా తీర్చిదిద్ది పల్లకిలో అధిష్ఠింపజేశారు. దేవస్థానం విద్వాంసుల నాదస్వరాలపనలు, పండితుల మంత్రోచ్చారణల నడుమ బేడా మండప తిరువీధి జరిపారు. అనంతరం గోదాదేవి ఆలయంలో అధ్యాపకులు తిరుప్పావైలోని 12వ పాశురాన్ని విన్నపం చేశారు.

నిత్యాన్నప్రసాద పథకానికి రూ. 2 లక్షలు విరాళం

సింహాచలం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి మధురవాడకు చెందిన పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు దంపతులు రూ. 2 లక్షలు విరాళం సమర్పించారు. విరాళం మొత్తం రూ.2,00,116 లను చెక్కు రూపంలో ఆలయ ఏఈఓ నక్కాన ఆనందకుమార్‌కు శుక్రవారం అందజేశారు. ఆలయ ఆచారం ప్రకారం దాత కుటుంబ సభ్యులకు అధికారులు అంతరాలయంలో స్వామివారి దర్శనం కల్పించి, వేదాశీర్వచనాలు, ప్రసాదాలను అందజేశారు.

కమనీయం... అప్పన్న నిత్య కల్యాణం



సింహాచలం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అప్పన్న స్వామి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం కమనీయంగా సాగింది. ప్రభాత సేవలు ముగిసిన తరువాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. స్వామివారికి మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.



CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **KRISHNA REDDY GINNA** (New Name), S/o. Ginna Eswara Reddy, resident of D.No.27-11-122/1, Sundarayya Colony, Srinagar, Gajuwaka, Visakhapatnam, have my name from **GINNA KRISHNA** (Old Name) to **KRISHNA REDDY GINNA** (New Name). Henceaftger all my documents and correspondence will continue with my new name **KRISHNA REDDY GINNA**

AJV_230767

CHANGE OF NAME

I, undersigned **BANJARA SUKA DEVI (New Name)**, previously called **BANJARA SUNITHA (Old Name)**, Resident of H.No.4-5-41, Chandapulavari Street, Woodpeta, Anakapalle Village & Post, Anakapalle Mandal, Anakapalle District - 531001. Have changing my name from **BANJARA SUNITHA (old name)** to **BANJARA SUKA DEVI (New name)** shall hence forth I am being called as **BANJARA SUKA DEVI (New Name)** for all purposes.

PASSPORT LOST

★ I, **REDDIPALLI LOKESH KUMAR**, S/o. Reddipalli Kanaka Rao, resident of D.No.32-11-1//82, Block No.N3(2), Pavan Midway Residency, Sheela Nagar, BHPV Post, Pedagantyada, have lost my Original Passport bearing No. **Z2985329** while I was travelling Sheelanagar to My House by bike. If any found please contact: **7660038919**

AJV_204971

TOLET / LONG LEASE

★ **TOLET / LONG LEASE** MADHURAWADA 1100 sft. Commercial Maruti pdn Paradise Car Shed Junction, HIGHWAY FACING. Preferable for Clinics, Banks, Offices. Cont.: 9440631208

AJV_205207

FLATS FOR SALE

★ గేటెడ్ కమ్యూనిటీ (కె.ఎస్.ఆర్. గ్రీన్ వ్యాలీ) 1545 చ.అ. (నార్త్ ఫేస్) - ఇమ్మీడియేట్ సేల్ - సీరియస్ బయ్యర్స్ ఓన్లీ - డైరెక్ట్ ఓనర్. సంప్ర॥ 9346658900

AJV_205211

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

HOUSE FOR SALE

★ **233 sq.yrds,** North Facing House for Sale with 7 Bed Rooms, 4 Bath Rooms, 2 Story at Seethammadhara. Cont.: 7207134455

AJV_205048

For Advertisement Contact :
9963231176, 9966165093



యాతపేట సమీపంలో దుస్థితి, నమ్మివానిపేట డంపింగ్ యార్డుకు వెళ్లే మార్గంలో గుంతలు



గోరింట ఫౌల్ట్రీ రోడ్‌లో వాహనదారుల పాట్లు

అధ్వానంగా కుమ్మరిపాలెం-తాళ్లవలస రహదారి

భీమునిపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని చిన్నబజారు జంక్షన్ నుంచి యాతకుమ్మరిపాలెం మీదుగా తాళ్లవలస జాతీయ రహదారి వరకు ఉన్న రహదారి గోతులు పడి అధ్వానంగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం సుమారు 4.5 కిలోమీటర్ల మేర ఉంటుంది. జీవీఎంసీ నమ్మివానిపేట డంపింగ్ యార్డు వరకు 2.5 కిలోమీటర్లు జీవీఎంసీ పరిధి, మిగిలిన చిన్నివాని చెరువు నుంచి యాతపేట మీదుగా తాళ్లవలస హైవే వరకు 1.5 కిలోమీటర్లు పంచాయతీరాజ్ శాఖ పరిధికి వస్తుంది. దీంతో ఈ రెండు శాఖల మధ్య ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడంతో రహదారి మొత్తం గోతులమయంగా మారింది. ఏళ్ల తరబడి నిర్వహణ పట్టించుకోకపోవడంతో వాహనచోదకులకు ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. అధికారుల మధ్య సమన్వయ లోపానికి నిర్లక్ష్యం తోడవడంతో రోడ్డు ఈ దుస్థితికి చేరినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. సంక్రాంతి నాటికి రహదారుల్లో ఎక్కడా గోతులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశిస్తుంటే, భీమిలిలో అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. కాగా రోడ్డు దుస్థితిపై భీమిలి జోనల్ కార్యాలయం పబ్లిక్ వర్క్స్ ఏఈ సురేశ్ వద్ద ప్రస్తావించగా త్వరలో ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ఏఈ కూరాకుల నివేదితతో మాట్లాడగా, ఇటీవల మొత్తం 4.01 కిలోమీటర్ల రహదారికి రూ. 50 లక్షలతో ప్రతిపాదనలు చేశామని, నిధులు విడుదల కాగానే బీటీ రహదారిని నిర్మిస్తామన్నారు.



తగరపువలస బైపాస్ రోడ్డులో ఆందోళన చేస్తున్న వైసీపీ శ్రేణులు

విద్యుత్ చార్జీలు తగ్గించాలి : వైసీపీ

తగరపువలస, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ నాయకులు తగరపువలసలో శుక్రవారం పోరుబాట కార్యక్రమం చేపట్టారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు బైపాస్ రోడ్‌కు చేరుకుని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా చిట్టివలస విద్యుత్ సబ్‌స్టేషన్‌కు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 2వ వార్డు వైసీపీ అధ్యక్షుడు ఎస్. కరుణాకర్ రెడ్డి, 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, భీమిలి వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పద్మనాభం ఎంపీపీ కంటుభుక్త రాంబాబు, మజ్జి వెంకటరావు, జడ్పీటీసీ సభ్యులు సుంకరి గిరిబాబు, కోరాడ వెంకటరావు, బంక సత్యం, కోరాడ లక్ష్మణ, భీమిలి, తగరపువలస నాయకులు అల్లిపిల్లి నరస్సింగరావు, జగ్గుపల్లి ప్రసాద్, జీరు వెంకటరెడ్డి, మేరుగు చిన్నారావు, మహిళా నాయకురాలు ఎస్. సరళా రాణి, చిల్ల ప్రమీలా, జీరు పద్మ పాల్గొన్నారు.

మధురవాడలో పందుల బెడద

మధురవాడ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డులోని పలు ప్రాంతాల్లో పందుల బెడద తీవ్రంగా ఉంది. కొన్ని చోట్ల ఇళ్లల్లోకి చొరబడుతుండడంతో స్థానికులు భయపడుతున్నారు. గతంలో జీవీఎంసీ అధికారులు షూటర్లను నియమించి, పందుల సంచారాన్ని అరికట్టేవారు. ఇటీవల ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మిథిలాపురి వుడా కాలనీ, పోర్టు కాలనీ, స్వతంత్ర నగర్ కాలనీ, మల్లయ్యపాలెం, వాంబే కాలనీ ప్రాంతాల్లో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. అధికారులు ఆరు నెలలు కిందట పందుల పెంపకందారులను మధురవాడ కార్యాలయానికి పిలిపించి, వాటిని నివాస ప్రాంతాలకు దూరంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. దీంతో కొన్నాళ్లు వీటి బెడద తగ్గింది. ఇటీవల మళ్లీ వీధుల్లో గుంపు గుంపులుగా తిరుగుతున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రెవెన్యూ సదస్సులో 18 వినతులు



తహసీల్దార్ ఆనందరావుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పద్మనాభం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : వెంకటాపురంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వివిధ సమస్యలపై ప్రజలు 18 వినతులు ఇచ్చారు. వీటిలో మ్యుటేషన్ కోసం 10, సర్వే కోసం 5, కుల ధ్రువీకరణ కోసం 2, 22ఏ కోసం 1 దరఖాస్తు వచ్చింది. కార్యక్రమంలో తహసీల్దార్ కె. ఆనందరావు, డీటీ చంద్రశేఖర్, సర్పంచ్ రమణ, ఆర్ఐ శ్యామల పాల్గొన్నారు.

'మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త'

భీమునిపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేత్త అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.శుక్రవారం బీచ్‌రోడ్‌లోని జీఎస్ఆర్ భవన్‌లో ఆదర్శ హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యంలో ఆయన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా వున్న సమయంలో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, పలు సంస్కరణలతో ఆర్థిక మాంద్యం నుంచి దేశాన్ని కాపాడారని కొనియాడారు. అనంతరం ఆ సంస్థ అధ్యక్షుడు కృష్ణారావు మన్మోహన్ సింగ్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాబత్తుల సత్యనారాయణ, దాసరి కొండ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'పరీక్షా పే చర్చ' పై అవగాహన

భీమునిపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి విశాఖ జిల్లాలో పరీక్షా పే చర్చ నమోదును వేగవంతం చేయాలని ఆ కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి, భీమిలి డైట్ కళాశాల లెక్చరర్ నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన బక్కన్నపాలెం రోడ్‌లో వున్న చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా పే చర్చా కార్యక్రమంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేయించాలో వివరించారు. అలాగే తల్లిదండ్రులు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సందీప్, డీన్ ఢిల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్‌లో బ్యూటీ సినిమా షూటింగ్

సాగర్‌నగర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సాగర్‌నగర్ తీరంలో సీనియర్ సినీ నటులు నరేశ్, పవిత్ర శుక్రవారం సాయంత్రం సందడి చేశారు. బ్యూటీ సినిమా షూటింగ్‌లో భాగంగా వారు ఇక్కడికి చేరుకున్నారు. నరేశ్, పవిత్రపై బీచ్ వద్ద పలు సన్నివేశాలను చిత్రీకరించారు. సందర్శకులు నరేశ్, పవిత్రతో సెల్ఫీలు దిగడానికి పోటీ పడ్డారు.



సాగర్‌నగర్ బీచ్ వద్ద సినీ నటులు నరేశ్, పవిత్ర

బోధనలో మార్పు అవసరం : ఆర్‌జేడీ

భీమునిపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు అడిగే ప్రశ్నలకు విద్యార్థులు భయపడుతూ సమాధానాలు చెప్పే విధంగా కాకుండా వినూత్నంగా బోధన చేయాలని పాఠశాల విద్యా శాఖ ఆర్‌జేడీ బి. విజయ భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన మంగమారిపేట హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నది ఉన్నట్టుగా ఉపాధ్యాయుల వద్ద విద్యార్థులు అంగీకరించే చక్కటి వాతావరణం ఏర్పడాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సమాజంలోని పరిస్థితులపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు.

రుషికొండ బీచ్‌ను సందర్శించిన ఏపీటీడీసీ చైర్మన్



అధికారులకు సూచనలు ఇస్తున్న బాలాజీ

సాగర్‌నగర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని టూరిజం ప్రాజెక్టుల పర్యటనలో భాగంగా ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ శుక్రవారం రుషికొండ బీచ్‌ను సందర్శించారు. ముందుగా ఆయన పలు టూరిజం ప్రాజెక్టులను సందర్శించి, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుషికొండ బ్లూఫ్లాగ్ బీచ్‌లో సౌకర్యాలు మెరుగుపరచి, పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ముందుచూపుతో ఇటీవల కొత్త టూరిజం పాలసీని రూపొందించారని, దానికి అనుగుణంగా రాష్ట్ర పర్యాటకాన్ని విశ్వ వ్యాప్తం చేసేలా తమవంతు కృషి చేస్తామన్నారు. విశాఖలో నేపాల్ ఎంబసీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు ఒప్పందాలను కుదుర్చుకున్నామని తెలిపారు. మంగవారిపేటలో ఉన్న 17 ఎకరాల్లో బీచ్ రిసార్ట్స్, తొట్లకొండ బీచ్‌లో ఉన్న 2.4 ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాల్లో అదనంగా ప్రొక్యూర్ చేసి ఫుడ్ కోర్టు, రిసార్ట్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

పాఠశాలల్లో ఏపీటీఎఫ్ ఎన్నికల ప్రచారం

పద్మనాభం రూరల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ శుక్రవారం అనంతవరం, గంధవరం, పాండ్రంగి, మద్ది, పద్మనాభం, రెడ్డిపల్లి, రేవిడి పాఠశాలలను సందర్శించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోని సూర్యనారాయణ, మండల సభ్యులు పద్మరాజు, ఎర్రయ్య, రామారావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

మధురవాడ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా నాయకులు శుక్రవారం ఏడో వార్డులోని నగరంపాలెంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ మధురవాడ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, నాయకులు వాండ్రాసి నరసింహులు, సన్నిసాత్రుడు, సంధ్యాకుమారి, రమణ, అప్పలకొండ, త్రినాథ్, రాము, మంగ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

మధురవాడ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ ఏడో వార్డు స్వతంత్రనగర్ కాలనీ బూత్ నంబరు 319 పరిధిలో టీడీపీ నాయకులు శుక్రవారం సభ్యత్వ నమోదు చేపట్టారు.పార్టీ విశాఖ పార్లమెంట్ కార్యదర్శి, యూనిట్ ఇన్‌చార్జి నాగోతి సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో వార్డు కార్యదర్శి కానూరి అచ్చుతరావు, వాసుపల్లి బండయ్య, లొడగల భవానీ, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎస్సీ కుల గణన వివరాలు

భీమునిపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఎస్సీ కుల గణన సర్వే వివరాలను అన్ని పంచాయతీలు, సచివాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచామని ఎంపీడీఓ ఎన్. హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయా వివరాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా.. పంచాయతీ కార్యాలయాల్లో ఈనెల 31వ తేదీలోగా లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. విచారణ జరిపి, 10న తుది జాబితాను ప్రకటించనున్నట్టు చెప్పారు.

'అంతర్జాతీయ ప్రమాణాలతో గీతం బిజినెస్ స్కూల్'

సాగర్‌నగర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌ను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్వహిస్తున్నట్టు వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు తెలిపారు. గీతంలో చదువుకున్న 1990-95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆధునీకీకరించిన నూతన తరగతి గదులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలపడానికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మలచడానికి అనువైన వాతావరణం నెలకొల్పుతున్నట్టు తెలిపారు..గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను సమకాలీన అంశాలతో ఏటా మార్పు చేస్తున్నామని, పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా మానవ వనరులకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ లూబ్నానిహర్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ సాయి సుధాకర్, ప్రొఫెసర్ పి. షీలా, డాక్టర్ జోసఫ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కొత్తూరు, డిసెంబరు (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మండలం చింతనిప్పుల అగ్రహారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా భార్య, పిల్లలు స్వల్పంగా గాయపడ్డారు. అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... విశాఖలోని వేపగుంటకు చెందిన ముద్దాడ రాజేంద్ర(35)భార్య, కుమారుడు, కుమార్తె కలిసి ద్విచక్రవాహనంపై ఒంపోలు వెళుతున్నాడు. దారిలో సీహెచ్ఎన్ అగ్రహారం వద్ద జాతీయ రహదారిపై ఆకస్మికంగా కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడిపోయారు. రాజేంద్ర తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య, పిల్లలకు స్వల్పంగా గాయాలయ్యాయి. వీరు విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

విశాఖ స్మృతిలో మన్మోహన్‌సింగ్

... 5వ పేజీ తరువాయి

మన్మోహన్‌సింగ్ ప్రారంభించారు. యూజీసీ చైర్మన్‌గా మన్మోహన్‌సింగ్...అనేక మంది వర్సిటీ ఆచార్యులు, శాస్త్రవేత్తలతో కలసి పనిచేశారు. సైన్స్ కాంగ్రెస్ సమావేశాల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొని సహచర మిత్రులను పలకరించారు. రెండోసారి ప్రధాని అయిన తరువాత 2009 జూలై 26న భార్యతో కలిసి ఆయన విశాఖపట్నం విచ్చేశారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఐఎన్ఎస్ అరిహంత్‌ను నేవల్ డాక్‌యార్డులో ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను ఆప్యాయంగా పలకరించారని కాంగ్రెస్ నేతలు గుర్తుచేసుకుంటున్నారు. దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసిన మన్మోహన్‌సింగ్ మరణం తీరని లోటని పేర్కొంటూ ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

గొప్ప మానవతావాది : కేఎస్ చలం

ఆర్థిక సంస్కరణలను మానవ అభివృద్ధి క్రమంలో అమలుపరిచిన గొప్ప మానవతావాది మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని, ఆయన మరణం దేశానికి, వ్యక్తిగతంగా తనకు పెద్ద లోటు అని యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ మాజీ చైర్మన్ ఆచార్య కేఎస్ చలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మిత్రుల ద్వారా తన పరిశోధన వివరాలు తెలుసుకొని రాజ్యాంగ పదవి అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యునిగా నియమించారని పేర్కొన్నారు. తాను ఇన్‌చార్జి చైర్మన్‌గా ఉన్నప్పుడే మన్మోహన్‌సింగ్ ప్రధాని అయ్యారని, ఆయన్ను స్వయంగా కలిసి మాట్లాడినట్టు తెలిపారు. నీలాంటి వారు దేశానికి అవసరమంటూ ఆయన ప్రోత్సహించారని పేర్కొన్నారు. నేటి దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మన్మోహన్‌సింగ్ మృతి తీరని లోటని చెప్పారు.

నిబంధనలకు పాతర! అక్రమాల జాతర!!

... 5వ పేజీ తరువాయి

చెప్పినా చెవికి ఎక్కించుకోవడం లేదు.

● ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో డి 33, డి 33 బి, 34, 35 ప్లాట్లకు ఆనుకొని ఉన్న ఏపీఐఐసీ భూమిని ఏఎస్ఎన్ మెగా షాపింగ్ మాల్ యాజమాన్యం ఆక్రమించుకుని తమ వద్ద పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల కోసం టాయిలెట్లు నిర్మించింది. వాటికి సెప్టిక్ ట్యాంక్ గానీ, స్టోరేజీ ట్యాంకు గాని నిర్మించలేదు. పైపులు పెట్టి నేరుగా మురుగు కాలువలోకి వదిలేస్తున్నారు. ఇలాంటి పనుల వల్ల స్థానిక ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఐలా కమిషనర్ చెప్పినా వినడం లేదు.

● మాల్‌కు దక్షిణం వైపు సెట్ బ్యాక్‌లు వదలకుండా నిర్మాణాలు చేపట్టారు.

● ఇది ఏపీఐఐసీ లేఅవుట్. అందులో రోడ్డు నంబరు 12ను రెండు మీటర్ల మేర ఆక్రమించి కాంపౌండ్ వాల్ నిర్మించారు. దానిని తొలగించాలని 2024 ఫిబ్రవరి నుంచి ఆగస్టు వరకు అనేకమార్లు నోటీసులు ఇస్తూనే ఉన్నా స్పందించలేదు.

● ఒక పైపులైన్ వేసి దానిని మురుగు కాలువకు కనెక్ట్ చేయడానికి పక్కనే ఉన్న రహదారిని జేసీబీతో ధ్వంసం చేశారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఆ రోడ్డు బాగు చేయలేదు.

● భవనం నిర్మాణం సందర్భంగా రోజూ వెలువడే వ్యర్థ జలాలను రోడ్డుపైకి వదిలేస్తున్నారు. దాంతో ఆ మార్గం అంతా బురదగా మారి వాహన చోదకులు ఇబ్బందిపడుతున్నారు. అలా వ్యర్థ జలాలు బయటకు వదలవద్దని నోటీసులు ఇచ్చినా స్పందించడం లేదు.

● మాల్‌కు సంబంధించిన కాలువ అవుట్‌లెట్ సంపును పక్కనే రహదారిని ఆక్రమించి నిర్మించారు. దానిని తొలగించాలని అక్టోబరు 24న నోటీసులు ఇచ్చారు. స్పందన లేదు.

ఇలా ఇచ్చిన ప్రతి నోటీసును బుట్ట దాఖలు చేస్తూ...అధికారులకు సవాల్ విసురుతున్నారు.

రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదుల వెల్లువ

... 5వ పేజీ తరువాయి

22-ఎ-1-సి నుంచి తొలగించారు.

● పెందుర్తి మండలం చినగదిలి, వేపగుంట, పెందుర్తి, వాలిమెరక, నరవ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురయ్యాయని, కొన్నిచోట్ల భవనాలు నిర్మించి విక్రయించేశారని ఫిర్యాదులు వచ్చాయి. గోపాలపట్నం ప్రాంతం నుంచి ఆక్రమణలపై ఫిర్యాదులు అందాయి. మిగిలిన మండలాల్లో ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా 22-ఎ నుంచి తమ భూములను మినహాయించాలని ఎక్కువ వినతులు అందాయి.

● గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో దొర్లిన తప్పులపై సదస్సుల్లో ఫిర్యాదులు అందాయి. సర్వే నంబర్లు మార్పు, విస్తీర్ణం తగ్గింపు, ఒకరి పేరు బదులు మరొకరి పేరు నమోదు వంటి అంశాలపై వేలల్లో వినతులు వచ్చాయి. ఇంకా పట్టాదారు పాసుపుస్తకాల జారీ, భూముల మ్యుటేషన్‌లో జాప్యాన్ని నివారించాలని కోరుతూ పలువురు వినతపత్రాలు అందజేశారు.

పీఎఫ్ కోసం ఎదురుచూపు

... 5వ పేజీ తరువాయి

సుమారు రూ.65 కోట్ల వరకూ రావలసి ఉందని చెబుతున్నారు. గత ఏడాది దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి ఇప్పటికీ పార్టు పేమెంట్ కూడా విడుదల కాలేదని ఉద్యోగాల సంఘాల ప్రతినిధి ఒకరు వెల్లడించారు. తమ డబ్బులు తమకు ఇచ్చేందుకు అభ్యంతరమేమిటని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ఆర్జిత సెలవులకు సంబంధించి బకాయిలు విడుదల చేయడం రెండేళ్ల నుంచి ప్రభుత్వం మరిచిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ హయాంలో పట్టించుకోలేదని, కనీసం కూటమి ప్రభుత్వమైన పీఎఫ్ డబ్బులు చెల్లింపునకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

... 5వ పేజీ తరువాయి

తేదీల్లో (ప్రతి మంగళవారం) రాత్రి 8.10 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.05 గంటలకు దువ్వాడ చేరుతుంది. ఇక్కడ నుంచి బయలుదేరి సాయంత్రం 5.45 గంటలకు కటక్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07166 నంబరుతో ఈ రైలు జనవరి 8, 15, 22 తేదీల్లో (ప్రతి బుధవారం) రాత్రి 10.30 గంటలకు కటక్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.35 గంటలకు దువ్వాడ, రాత్రి 9 గంటలకు హైదరాబాద్ చేరుతుంది. సికింద్రాబాద్-బ్రహ్మపూర్-సికింద్రాబాద్ వయా దువ్వాడ: 07027 నంబరు గల రైలు జనవరి 3, 10 తేదీల్లో (ప్రతి శుక్రవారం) రాత్రి 8.15 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.22 గంటలకు దువ్వాడ, మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపూర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07028 నంబరుతో ఈ రైలు జనవరి 4, 11 తేదీల్లో (ప్రతి శనివారం) సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మపూర్‌లో బయలుదేరి రాత్రి 9.55 గంటలకు దువ్వాడ, మరుసటిరోజు ఉదయం 11.35 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.

అంగన్‌వాడీ కేంద్రాలకు తగ్గిన గుడ్ల సరఫరా!

... 5వ పేజీ తరువాయి

ఇండెంట్ పెట్టాలి. ఆ మేరకు గుడ్లు, పాలు, చిక్కీలు వంటివి కేంద్రాలకు సరఫరా చేయాలి. అయితే, గడిచిన రెండు నెలల నుంచి ఇండెంట్ పెట్టిన మేరకు సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్టు సిబ్బంది చెబుతున్నారు. ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసినా స్పందన లేదని పలువురు టీచర్లు పేర్కొంటున్నారు. జిల్లాలోని 776 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో సుమారు 17 వేల మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఉంటున్నారు. వీరికి నెలకు 25 చొప్పున గుడ్లు ఇస్తారు. నెలకు 20 లక్షల గుడ్లు వరకూ కాంట్రాక్టర్ సరఫరా చేయాలి. అయితే, రెండు నెలల నుంచి ఈ సంఖ్య చాలా తగ్గిందంటున్నారు. అంగన్‌వాడీ టీచర్ల గ్రూపుల్లో ప్రస్తుతం గుడ్ల సరఫరాపై చర్చ సాగుతోంది. తమకు ఎన్నెన్ని గుడ్లు తక్కువగా వచ్చిందీ టీచర్లు గ్రూపులో పోస్టు చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపించాలని కోరుతున్నారు.

బీరు బాటిల్‌తో దాడి

మల్కాపురం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అద్దెకు తీసుకున్న ఆటో కోసం అడిగినందుకు ఓ వ్యక్తి బీర్ బాటిల్‌తో దాడి చేశాడు. త్రినాథ్‌పురంలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. ప్రకాశనగర్ ప్రాంతానికి చెందిన నరేశ్‌కుమార్ ఇటీవల రుషి సంతోష్‌కుమార్ వద్ద ఆటోను అద్దెకు తీసుకున్నాడు. కొద్దిరోజులుగా నరేశ్ ఆటో అద్దె ఇవ్వలేదు సరికదా, ఆటో ఎక్కడ ఉందని అడిగితే మాయ మాటలు చెప్పి తప్పించుకొని తిరుగుతున్నాడు. గురువారం రాత్రి త్రినాథ్‌పురం జంక్షన్ వద్ద సంతోష్‌కుమార్‌కు నరేశ్ ఎదురుపడడంతో ఆటో కోసం అడిగాడు ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో నరేశ్ తన వద్ద ఉన్న బీరు బాటిల్‌తో సంతోష్‌కుమార్ పొట్టలో పొడిచాడు. దీంతో అతనికి తీవ్ర గాయమైంది. ఘర్షణలో నరేశ్ కూడా గాయపడ్డాడు. ఇంత గొడవ జరిగినప్పటికీ నరేశ్ తనకు ఏమీ తెలియనట్టు మల్కాపురం పోలీసు స్టేషన్‌కు వెళ్లి తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని తెలిపారు. అతను వెళ్లిన కొంతసేపటికి సంతోష్‌కుమార్ కూడా స్టేషన్‌కు వెళ్లి గొడవ గురించి వివరిస్తూ పొట్టపై గాయాన్ని చూపించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు సీఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ములాఖత్ సమయంలో నిబంధనలు పాటించాలి

» కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ మహేశ్‌బాబు



ములాఖత్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు

ఆరిలోవ, డిసెంబరు 27 : (ఆంధ్రజ్యోతి) : కేంద్ర కారాగారంలో వివిధ కేసులకు సంబంధించి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను కలిసేందుకు వస్తున్న వారికి జైలు అధికారులు పలు సూచనలు చేశారు. ములాఖత్‌కు వచ్చే వారెవరూ ఎలాంటి మత్తు పదార్థాలు, పొగాకు వస్తువులు తీసుకొని రాకూడదని స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జైలు సూపరింటెండెంట్ మహేశ్‌బాబు హెచ్చరించారు.

ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ములాఖత్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ములాఖత్ సమయంలో పకడ్బందీగా పరిశీలన ఉంటుందన్నారు. అలాగే ఈ వివరాలను అందరికీ తెలియపరిచేలా ప్రత్యేకంగా బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.

కత్తితో దాడికి పాల్పడిన వాచ్‌మన్‌పై కేసు

సీతంపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మోటారు వేసి వదిలేస్తే నీరు వృథాగా పోదా? అంటూ మందలించిన వ్యక్తిపై ఆగ్రహించిన ఓ వాచ్‌మన్ అతనిని కత్తితో పొడిచి గాయపరిచాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో శ్రీనివాస్ అర్బన్ అపార్టుమెంట్‌లో సంపత్ మహేశ్వరి (60) అనే వ్యక్తి పైఅంతస్తులో నివాసం ఉంటున్నారు. ఆయన పాలరాతి వ్యాపారి. శుక్రవారం ఉదయం కిందికి దిగి వాచ్‌మెన్ జి.చిన్నారావుతో ట్యాంక్‌లో వృథాగా నీరుపోతుందని, ఎందుకు అలా మోటార్ వేసి వదిలేస్తున్నావని మందలించారు. అనంతరం బయటకు వెళ్లిపోయిన ఆయన మధ్యాహ్నం తిరిగి భోజనానికి ఇంటికి వచ్చారు. వాచ్‌మెన్ చిన్నారావు అతనిని గమనించి ఉదయం తిట్టావెందుకంటూ గొడవ పడ్డాడు. పూటుగా తాగి ఉన్నావని, గొడవ వద్దని సంపత్ వారించినా వినకపోవడంతో ఇద్దరి మధ్య గొడవ పెరిగింది. అక్కడే పనిచేస్తున్న కార్పెంటర్లు, వాచ్‌మెన్ కుటుంబికులు వారిని విడిపించారు. ఇంతలో వాచ్‌మెన్ ఇంటిలో ఉన్న కత్తి తెచ్చి సంపత్ మహేశ్వరి కడుపులో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన సంపత్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాచ్‌మెన్ చిన్నారావును అదుపులోకి తీసుకున్నారు.

సినిమా గైడ్

- **బచ్చలమల్లి:** సంగం, రమాదేవి, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)
- **విడుదల-2:** శ్రీకన్య, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని(గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **యుఐ:** శారద, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక)
- **ముఫాసా:** జగదాంబ, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-2 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **పుష్ప-2:** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 20, వంకాయలు (తెలుపు) 34,వంకాయలు (నలుపు) 50, బెండకాయలు 30, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 40, బీరకాయలు 52, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 14, క్యాబేజి 24, క్యారెట్ 40 దొండకాయలు 44, బంగాళదుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 100, అల్లం (పాతది)50, బరబాటి 42, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 30 దోస కాయలు 28, వె ల్లుల్లి (పెద్దవి) 280, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 50, పొటల్స్ 60, కీరదోస 34, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 44, చిలగడదుంపలు 40, కంద 60, దేముడు చిక్కుడు 40, కొండఉసిరి 55, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, క్రరపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	600
విజయనగరం	604
శ్రీకాకుళం	604

చికెన్ ధరలు (బ్యాగ్)	
రైతు ధర	100
లైవ్ ధర	120
విత్ స్కిన్	210
స్కిన్‌లెస్	220

స్టీల్‌ప్లాంటు స్థలాలు అన్యాక్రాంతం!

» హెచ్‌బీ కాలనీలోని క్వార్టర్స్ విలువైన స్థలాల పరిరక్షణపై నిర్లక్ష్యం
» సెక్యూరిటీ కార్యాలయం ఉన్నా సరిగా విధులు నిర్వహించని సిబ్బంది
» బడ్డీలు ఏర్పాటు, పశువుల పెంపకానికి యథేచ్ఛ ఆక్రమణ


క్వార్టర్స్ వద్ద స్టీల్‌ప్లాంట్ సెక్యూరిటీ కార్యాలయం


స్టీల్‌ప్లాంట్ స్థలాల్లో పశువుల పెంపకం

వెంకోజీపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం షిఫ్ట్‌ల వారీగా ఉద్యోగాన్ని హాజరవుతారు. కార్యాలయంలో కూర్చొని కబుర్లు చెబుతూ కాలాన్ని గడుపుతారు. నెలొచ్చేసరికి జీతం తీసుకుంటారు. ఇదీ హెచ్‌బీ కాలనీలోని స్టీల్ ప్లాంటు మెయింటెనెన్స్ కార్యాలయంలోని సెక్యూరిటీ/పోలీసు సిబ్బందిపై ఉన్న విమర్శ. ఇక్కడున్న కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించేందుకు వీరిని స్టీల్‌ప్లాంటు యాజమాన్యం నియమించింది. అయితే వీరు మాత్రం సరిగా విధులు నిర్వహించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ఈ ప్రాంతంలో 15 ఏళ్ల క్రితం నిండుగా క్వార్టర్స్ అందులో స్టీల్‌ప్లాంటు ఉద్యోగుల కుటుంబాలు ఉండేవి. రానురానూ ఉద్యోగులు పదవీ విరమణ చేయడం, కొత్త వారికి ఇక్కడ ఇళ్లు కేటాయించక పోవడంతో క్వార్టర్స్ అన్నీ కొన్నాళ్లుగా నిర్వీర్యం అవుతూ వచ్చాయి. దీంతో చీకటి పడితే అసాంఘిక కార్యకలాపాలు, పశువులు, కుక్కల సంచారం, ఆకతాయిలకు అడ్డాగా ఈ క్వార్టర్స్ తయారయ్యాయి. కొన్నాళ్ల కిందట స్టీల్‌ప్లాంటు యాజమాన్యం పాడు పడిన క్వార్టర్స్ ఉద్యోగులు పదవీ విరమణ తరువాత ఖాళీ చేసిన క్వార్టర్స్‌ను వెంటనే పడగొట్టి చుట్టూ ప్రహరీ నిర్మించడంతో పాటు కాపలాగా ఇక్కడొక స్టీల్‌ప్లాంటు మెయింటెనెన్స్, సెక్యూరిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది.

అయితే సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ నియమించిన సెక్యూరిటీ సిబ్బంది తూతూ మంత్రంగానే విధులను నిర్వరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. క్వార్టర్స్ గోడ పక్కనే బడ్డీలను ఏర్పాటు చేసినా, యథేచ్ఛగా గోవులను పెంచుతున్నా అడ్డుకోవడమే లేదని పలువురు అంటున్నారు. ఇందుకు కారణంగా ఆయా వ్యక్తులు, వ్యాపారుల నుంచి ఇక్కడ సెక్యూరిటీ సిబ్బందికి డబ్బు ముడుతుండడమే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి.

గత ఏడాది హెచ్‌బీకాలనీ మెయిన్ రోడ్డులో ఉన్న బడ్డీలను జీవీఎంసీ తొలగించి రోడ్డుకు ఇరువైపులా కాలువలు, మోడ్రన్ ఫుట్‌పాత్‌లను నిర్మించింది. కానీ కాలనీ రోడ్డులో మాత్రం బడ్డీలు యథేచ్ఛగా పెరిగిపోయాయి.


ప్లాంటు స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు

అంతేకాకుండా క్వార్టర్స్ స్థలాలలో గోవుల పెంపకం కూడా సాగుతోంది. దీంతో క్వార్టర్స్ స్థలాల్లో ఎటు చూసిన గోవులే కనిపిస్తాయి. పాల వ్యాపారులంతా విపరీతంగా పెరిగి ఈ స్థలాలను విచ్చలవిడిగా వాడుకుంటున్నారు.

ఇటీవల స్టీల్‌ప్లాంటు ఈ స్థలాలన్నింటిని విక్రయించేందుకు యాజమాన్యం ఆన్‌లైన్ ఆక్షన్‌ను నిర్వహించింది. ఈ క్రమంలో చాలా మంది స్థలాలను దక్కించుకున్నారు. దీనిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కోర్టుకు కూడా వెళ్లారు. అయితే కోర్టు ఈ కేసును కొట్టేయడంతో ఆన్‌లైన్‌లో స్థలాలను పొందిన వారంతా చాలా రిజిస్ట్రేషన్‌లు కూడా చేసుకున్నారు. ఈ ఆన్‌లైన్ ఆక్షన్ జరిగినప్పుడే క్వార్టర్స్ గోడలకు ఆనుకుని ఉన్న బడ్డీలను తొలగించాలని కొనుగోలుదారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బడ్డీల యజమానులకు నోటీసులు కూడా స్టీల్‌ప్లాంటు వారు ఇచ్చారు. కానీ వాటిని మాత్రం తొలగించలేకపోయారు. ఈ బడ్డీలు రోడ్డుపైన ఉండడంతో జీవీఎంసీ వారు కూడా తమతో సహకరించాలని కోరారు కానీ తొలగించడం అయితే జరగలేదు. స్టీల్‌ప్లాంటు స్థలాల్లో యథేచ్ఛగా పెరిగిన ఆవుల పెంపకాన్ని కూడా ఇక్కడ సెక్యూరిటీ నియంత్రించకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

42 అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్, పాల్గొన్న సభ్యులు

వెంకోజీపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్టాండింగ్ కమిటీ ఆమెదం తెలిపిందని ఛైర్మన్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఏజెండాలోని 45 అంశాల్లో 15, 16, 39 వాయిదా వేసి, మిగిలిన 42 అంశాలను సభ్యులు ఆమో దించారన్నారు. సమావేశంలో అధికారులు సి.వాసు దేవారెడ్డి, ఆదినారాయణ, మంజుల, సాంబమూర్తి, అప్పారావు, శ్రీధర్, గంగాధరరావు, చిరంజీవి, తారా ప్రసన్న పాల్గొన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు నివాళి

భారతదేశ ఆర్థిక సంస్కర్త, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణం దేశానికే తీరని లోటని నగర మేయర్, స్థాయి సంఘం ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్థాయీ సంఘం సమావేశంలో నివాళి అర్పించారు.

ఫొటోగ్రఫీపై శిక్షణ రేపు

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): విశాఖ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ శిక్షణ తరగతులను ఈ నెల 29న బీచ్ రోడ్డులోని హవామహల్‌లో నిర్వహించనున్నట్టు ప్రోగ్రామ్ ఛైర్మన్ బీకే అగర్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 నుంచి 8.30 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. డిజిటల్ కెమెరా, కంపోజిషన్, ఎక్స్‌పోజర్, రిఫ్లెక్టర్స్ వినియోగం, ఫోజింగ్, ఫోన్లు వినియోగించి ఉత్త మంగా ఫొటోలు తీయడం తదితర అంశాల్లో మెలకువలు నేర్పుతామన్నారు.ప్రతి బ్యాచ్‌కు నాలుగు థియరీ, ప్రాక్టికల్ తరగతులుంటాయన్నారు. కెమెరా ఉండి, ఇంగ్లిష్ పరిజ్ఞానం ఉన్నవారు బీకే అగర్వాల్ 92466 23460, కృష్ణమోహన్ 94407 33358 నంబర్లలో సంప్రతించాలన్నారు.

పాఠశాల స్థలం ఆక్రమించి ఇంటికి మెట్ల నిర్మాణం

» స్కూలు ప్రాంగణం నుంచే రాకపోకలు
» రాత్రి వేళల్లో బడి గేటుకు తాళం వేయలేని పరిస్థితి


పాఠశాల స్థలంలో నిర్మించిన ఇంటి మెట్లు

ఆరిలోవ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎం 10వ వార్డులో గల ఇందిరానగర్‌లో ఓ ఇంటి మెట్లు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్మించారు. అయినప్పటికీ జీవీఎంసీ సిబ్బంది గాని, విద్యాశాఖాధికారులు గాని పట్టించుకోవడం లేదు. ఈ ఇంట్లో ఉన్న వారు బయటకు వెళ్లాలంటే స్కూలు గేటులో నుంచే రాకపోకలు చేస్తున్నారు. దీంతో రాత్రి సమయాల్లో కూడా స్కూలు గేటు వేయలేని పరిస్థితి నెలకొంది. ఇది స్కూలు భద్రతకు విఘాతమని స్థానికులు, తల్లిదండ్రులు అంటున్నారు. పాఠశాలలో విలువైన పరికరాలు, చోరీ వంటివి జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. పాఠశాల వైపు ఉంటే ఆ ఇంటి మెట్లను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

బాలాజీనగర్‌లో అనధికార కబేళా

» పట్టించుకోని అధికారులు
» దుర్వాసన భరించలేక స్థానికుల ఇబ్బందులు


కబేళా లోపలకు ఆవులను తరలిస్తున్న దృశ్యం

ఆరిలోవ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాలాజీనగర్‌లోని శివాలయం సమీపంలో అక్రమంగా గోవధ శాలలు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. ఇక్కడ యథేచ్ఛగా గోవధ జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ గోవధ చేపట్టడమే కాకుండా గో మాంసం విక్రయాలు కూడా చేపడుతున్నారంటూ ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా అనారోగ్యంగా ఉన్న ముసలి గోవులను గాజువాకలోని గోవధ శాలకు తరలించి రాత్రి పూట వధిస్తుంటారు. కానీ ఇక్కడ పట్టపగలే గోవులను తెచ్చి చంపుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఈ విషయమై చాలాసార్లు ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. ఇది బహిరంగ రహస్యమే అయినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడం వెనుక జీవీఎంసీ వెటర్నరీ అధికారుల లాలూచీ ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న కబేళాపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉత్సాహంగా మెప్మా మేళా


మేళాలో మహిళల రద్దీ

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మహా నగర పాలక సంస్థ యూసీడీ విభాగం మెప్మా ఆధ్వర్యంలో అల్వార్ దాస్ మైదానంలో నిర్వహిస్తున్న సంజ్ఞ ఉత్సవ్ (డ్వాక్రా సంఘాలతో మేళా) శుక్రవారం సందర్శకులతో కిక్కిరిసింది. పండగ సీజన్ కావడంతో మేళాలో రెడీమేడ్ వస్త్రాలతో పాటు ఇతర దుస్తులు విపరీతంగా అమ్ముడవుతున్నాయి. ఒన్ గ్రామ్ గోల్డ్, ఆట వస్తువులు, కాస్మొటిక్స్ ఏటికొప్పాక బొమ్మలు, గృహలంకరణ వస్తువులు, డెకరేటివ్ ఐటమ్స్, పచ్చళ్లు, తినుబండారాలు స్టాళ్ల రద్దీని సంతరించుకున్నాయి. యూసీడీ పీడీ పర్యవేక్షిస్తున్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులతో పాటు వివిధ రకాల పిండి వంటలు, ఆహార పదార్థాలకు ఆదరణ లభిస్తోంది. ఈ నెల 29వ తేదీ రాత్రి 9 గంటల వరకూ ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

భిన్నత్వంలో ఏకత్వం మన సంస్కృతి


జ్యోతి ప్రజల్వన చేస్తున్న జీఎస్టీ కమిషనర్ మహ్మద్ అలీ

డాబాగార్డెన్స్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : భిన్నత్వంలో ఏకత్వం మన సంస్కృతి అని, మన విస్తృత రూపాల విశిష్టతను చాటడానికి మనమే కంకణం కట్టుకోవాలని జీఎస్టీ కమిషనర్ మహ్మద్ అలీ పేర్కొన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ట్రెడిషినల్ డ్యాన్స్ కాంగ్రెస్ (ఐటీడీసీ-2024) మూడు రోజుల ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఎనిమిది దేశాలకు చెందిన నృత్య కళాకారులు ఇందులో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వీవీ రమణమూర్తి మాట్లాడుతూ విశాఖలో ఇటువంటి ఉత్సవాలు జరగడం గొప్ప విషయమన్నారు.

ఆదాయ పన్ను శాఖ విశ్రాంత కమిషనర్ సూదగాని రవిశంకర్ నారాయణ్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వివిధ దేశాల నృత్య కళా ఖండాల ప్రదర్శనకు వేదిక కావడం సంతోషకరమన్నారు. అనంతరం వివిధ కూచిపూడి సంప్రదాయ బృందాల నృత్యం, ఏకకేళీ, బృంద నృత్య ప్రదర్శనలు, సీనియర్, జూనియర్ విభాగాల్లో పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.


వినూత్న ప్రదర్శన ఇస్తున్న కళాకారులు


హనుమంతవాక కొండవాలు ప్రాంతంలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు


అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డులోని హనుమంతవాక జంక్షన్ జాతీయ రహదారి 15కు సమీపంలో గల కొండవాలు ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ స్వాతిదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు రూ.30 కోట్ల జీవీఎంసీ నిధులతో కొండవాలులో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా రూ.18.60 లక్షలతో రిటైనింగ్ వాల్, రూ.19.20 లక్షలతో కాలువలు, సీసీ రోడ్లు వేయనున్నట్టు తెలిపారు. గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడ రక్షణ గోడతో పాటు వంతెన నిర్మాణం జరిపినట్టు చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు.

కార్యక్రమంలో జోన్-2 కమిషనర్ ఫణిరామ్, ఏఈ వెంకటరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నాజీరావు, టీడీపీ 9వ వార్డు ఇన్‌చార్జి బుడుమూరు గోవింద్, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలారావు, 12వ వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, బాదరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సౌరభం వేంకటేశ్వర వైభవోత్సవం

» సంప్రదాయబద్ధంగా ఉదయాస్తమాన సేవలు


ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న సీతారామాచార్యులు

ఎం.వి.పి.కాలనీ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరు భద్రం పార్కులో రుషిపీఠం సత్సంగం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ వేంకటేశ్వర వైభవం ఉదయాస్తమాన సేవా ఉత్సవాలలో రెండో రోజైన శుక్రవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. తిరుపతి నుంచి వచ్చిన స్వామి సుదర్శన సీతారామచార్యులు వైదిక భాషణంలో పలు ఆధ్యాత్మిక అంశాలను వివరించారు. వేంకటాచలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య దర్శనం చక్కని మధురానుభూతి అన్నారు. స్వామికి ప్రీతి పాత్రమైన పునుగు పిల్లి తైలాన్ని స్వామి అపాద మస్తకం పూస్తారన్నారు. 15వ శతాబ్దానికి చెందిన ప్రముఖ వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యులు స్వామిపై పాడిన గేయాల్లో కంతే శుక్రవారం గడియసొమ్ములన్నీ కడబెట్టి సొంపుతో గోనెం కట్టి పాడిన గేయం అజరామరమన్నారు. ఉదయాస్తమాన సేవ రెండో రోజు స్వామి వారికి ముందుగా సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ, అర్చన, తోమాల సేవ, తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు.


ప్రవచనం వింటున్న భక్తులు

అనంతునికి నవనీత ఉత్సవం


నవనీతంతో దర్శనమిస్తున్న కుంతీమాధవస్వామి

పద్మనాభం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం అనంత పద్మనాభునికి నవనీత ఉత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా గోదాదేవి, వేణుగోపాలస్వామిలకు విశేష అర్చనలు, బేడాసేవ చేశారు. ఆ తరువాత వేదపండితుల ఆధ్వర్యంలో కుంతీమాధవస్వామి మూలవిరాట్టును వెన్నతో అలంకరించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనం కల్పించారు. ఉత్సవానికి, ప్రసాద వితరణకు సీహెచ్ చిన్నబ్బాయి, పి.రమణ, పి.సూరిబాబు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, కె.పద్మ, నగేష్‌కుమార్, పాప, లక్ష్మి, ఈఓ నానాజీబాబు ఎర్నాయుడు, పద్దు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగం పేరిట దంపతులకు బురిడీ

» కన్సల్టెన్సీ ప్రతినిధులపై కేసు నమోదు

సీతంపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి తమ వద్ద రూ.లక్షల్లో డబ్బు వసూలు చేసి మోసం చేశారంటూ నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో దంపతులు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో పిఠాపురం వెంకటరమణ, లావణ్య దంపతులు నివాసం ఉంటున్నారు. కొద్దికాలం క్రితం ఓ దినపత్రికలో విదేశాల్లో ఉద్యోగ అవకాశాలన్న ప్రకటన ఇచ్చిన కన్సల్టెన్సీని సంప్రదించారు. యూరప్‌లోని మాల్టాలో స్టోర్ క్యాషియర్ ఉద్యోగం ఉందంటూ ఈ దంపతులను కన్సల్టెన్సీ వారు నమ్మించారు. ఈ క్రమంలో ఆ దంపతులు పోర్ట్ స్టేడియం సమీపంలోని ఆ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, రవికుమార్‌లకు ఫోను ద్వారా పలుమార్లు సుమారు రూ.6.20 లక్షలు పంపారు. వీసా వచ్చిందని నమ్మించి లావణ్యను పారిస్ మాల్టాకు పంపారు. అక్కడకు వెళ్లాక ఉద్యోగం లేదని, ఇంటిలో పని (హౌస్ కీపింగ్) చేయాలని చెప్పడంతో ఆమె తన భర్తకు తెలిపింది. మరికొంత మొత్తాన్ని కూడా వారి వద్ద నుంచి కన్సల్టెన్సీ ప్రతినిధులు వసూలు చేశారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన లావణ్య తన భర్తకు తెలపడంతో వెంకటరమణ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

■ **మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి**


ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పిస్తున్న శాసనసభ్యుడు వెలగపూడి రామకృషబాబు, టీడీపీ నేతలు చోడే పట్టాభిరామ్, పోతన్నరెడ్డి, పలువురు టీడీపీ నేతలు - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

ప్లాస్టిక్ కవర్లకు స్వస్తి చెప్పండి



గుడ్డ సంచులు వాడాలని వ్యాపారులకు సూచిస్తున్న జీవీఎంసీ అధికారులు

సీతమ్మధార, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగం కావాలని, ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి స్వస్తి చెప్పి, గుడ్డ సంచులు మాత్రమే వాడాలని సీతమ్మధార రైతుబజార్ ఎస్టేట్ అధికారి కృష్ణమూర్తి, జీవీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, అధికారులు సూచించారు. ప్లాస్టిక్ సంచుల వినియోగం మానాలని కోరుతూ శుక్రవారం సీతమ్మధార రైతుబజార్, మద్దిలపాలెం తదితర ప్రాంతాల్లో వ్యాపారులు, రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

'భూ విక్రయ హక్కు ఇవ్వాలి'

సీతమ్మధార, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అసైన్డ్ భూములు అమ్ముకో డానికి హక్కు మంజూరు చేయాలని నవయానం బహుజన సంక్షేమ సంఘం కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్ ఆవరణలో ఈ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 596 జీవో ద్వారా గత ప్రభుత్వం సుమారు 300 మందికి సంబంధించిన 609 ఎకరాలు అమ్ముకునే అవకాశం కల్పించగా, అందులో 171 ఎకరాలు మాత్రమే విక్రయించారన్నారు. జిల్లాలో సుమారు 6,738 ఎకరాల భూములుంటే అందులో 609 ఎకరాలకు మాత్రమే హక్కు లభించిందని, మిగిలిన వారికి కూడా ప్రభుత్వం అనుమతి మంజూరు చేయాలని కోరారు.

'విద్యుత్ ఛార్జీల భారం తగదు'

జ్ఞానాపురం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని పక్కన పెట్టి కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం తగదని 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమా అన్నారు. శుక్రవారం జ్ఞానాపురంలో కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో లాంతర్లు పట్టుకుని నిరసన తెలిపారు. వెంటనే చార్జీలు తగ్గించి హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వెలంగణిరావు, ఎల్.కుమార్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మన్మోహన్ చిరస్మరణీయుడు

కంచరపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రముఖ వైద్యుడు కూటికుప్పల సూర్యారావు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించారు. ఆర్థిక సంస్కరణల సారథి, ప్రపంచం మెచ్చిన రాజనీతిజ్ఞుడు డా.మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. దేశం ఒక గొప్ప మేధావిని కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తాను పద్మశ్రీ అవార్డు స్వీకరించానని గుర్తుచేసుకున్నారు. ప్రధానిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు.



భిన్నత్వంలో ఏకత్వం మన సంస్కృతి



నృత్యాంగనల వినూత్న ప్రదర్శన



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జీఎస్టీ కమిషనర్ మహ్మద్ అలీ

డాబాగార్డెన్స్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): భిన్నత్వంలో ఏకత్వం మన సంస్కృతి అని, మన విస్తృత రూపాల విశిష్టతను చాటడానికి మనమే కంకణం కట్టుకోవాలని జీఎస్టీ కమిషనర్ మహ్మద్ అలీ పేర్కొన్నారు. శుక్రవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డ్యాన్స్ కాంగ్రెస్ (ఐటీడీసీ-2024) మూడు రోజుల ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎనిమిది దేశాలకు చెందిన నృత్య కళాకారులు ఇందులో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి మాట్లాడుతూ విశాఖలో ఇటువంటి ఉత్సవాలు జరగడం గొప్ప విషయమన్నారు. ఆదాయ పన్ను శాఖ విశ్రాంత కమిషనర్ సూదగాని రవిశంకర్ నారాయణ్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వివిధ దేశాల నృత్య కళా ఖండాల ప్రదర్శనకు వేదిక కావడం సంతోషకరమన్నారు. అనంతరం వివిధ కూచిపూడి సంప్రదాయ బృందాల నృత్యం, ఏకకేళీ, బృంద నృత్య ప్రదర్శనలు, సీనియర్, జూనియర్ విభాగాల్లో పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమానికి సీపీ హామీ



సమావేశంలో ప్రసంగిస్తున్న పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, చిత్రంలో విశ్రాంత అధికారులు

మహారాణిపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): విశ్రాంతి పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి హామీ ఇచ్చారు. శుక్రవారం బీచ్‌రోడ్డులోని పోలీసు అధికారుల మెస్‌లో విశ్రాంత అధికారుల సంఘం విశాఖ జోన్ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శిబిరాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం, విశ్రాంత అధికారుల ఆరోగ్య భద్రత పథకంలో మార్పులు చేయాలని ప్రభుత్వానికి సూచించామన్నారు. ప్రస్తుత పోలీసు అధికారులకు మార్గదర్శక కార్యక్రమాలు చేపడుతూ, శాఖ పటిష్టతకు విధాన నిర్ణయాలపై అభిప్రాయాలు తెలపాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీలు ఎంవీ భాస్కరరావు, ఎంవీ కృష్ణారావు, విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కె.లక్ష్మణమోహన్, పలువురు అధికారులు, రిటైర్డ్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కనక మహాలక్ష్మికి మహా నైవేద్యం



అమ్మవారి మూలవిరాట్ ముందు పండ్లు, చీర, గాజులు, ఇతర పదార్థాలు

జగదాంబ కూడలి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. శుక్రవారం క్యూలైన్లు కిక్కిరిసి కనిపించాయి. మహిళలు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. పిండి పదార్థాలు, పండ్లు, పూలు, గాజులు, చీర అమ్మవారికి సమర్పించి ప్రత్యేకంగా పూజలు చేశారు.

వర్సిటీ మహిళల వాలీబాల్ టోర్నీకి ఏయూ జట్టు




టోర్నీకి ఎంపికైన యూనివర్సిటీ జట్టు

విశాఖపట్నం స్పోర్ట్సు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల వాలీబాల్ చాంపియన్‌షిప్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టును శుక్రవారం ఎంపిక చేశారు. ఏయూ గోల్డెన్ జూబ్లీ వాలీబాల్ కోర్టులో జరిగిన ఎంపిక పోటీలకు ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య జె.రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడాకారిణులను అభినందించి ఆలిండియా టోర్నీలో ప్రతిభ కనబరిచి ఏయూ ఖ్యాతిని పెంచాలని సూచించారు. ఏయూ స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి ఆచార్య ఎన్.విజయ్‌మోహన్ మాట్లాడుతూ వివిధ కళాశాలల నుంచి క్రీడాకారిణులు పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఉత్తమ జట్టును ఎంపిక చేయడంలో సెలక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ గోపీకృష్ణ, రవి పారదర్శకంగా వ్యవహరించారని పేర్కొన్నారు.

రైల్వేలో రాజభాష అమలు కమిటీ సమావేశం

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే డివిజనల్ కార్యాలయంలో రాజభాష అమలు కమిటీ నాలుగో త్రైమాసిక సమావేశం శుక్రవారం జరిగింది. డీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహూ అధ్యక్షతన జరిగిన త్రైమాసిక సమీక్షలో రాజభాష ప్రగతి, ఇతర కార్యక్రమాల అమలుపై ఆయన మాట్లాడారు. అన్ని శాఖలలో రాజభాష విధానాలను పాటించి, ప్రాముఖ్యతను తెలియజెప్పాలని సూచించారు. దీనికి సంబంధించి వర్కుషాపులు, సమావేశాలు నిర్వహించి భాషా విధానాలు మెరుగ్గా పాటించే నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. హిందీలో శిక్షణ పొందిన ఉద్యోగులను వినియోగించుకోవాలని సూచించారు. సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎంఎస్ఎన్ మూర్తి హిందీలో ఇందనం పొదుపుపై సాంకేతిక సదస్సు నిర్వహించారు. విద్యుత్ శాఖ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై ప్రదర్శన ఇచ్చారు.

తెలుగు భాషను కాపాడుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సూర్యారావు, వేదికపై ప్రభాకర్, నాంచారయ్య తదితరులు

సీతంపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషను కాపాడుకోవలసిన అవసరం ఉందని, రాబోయే తరాలు మాతృభాషకు దూరం కాకూడదని ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. ద్వారకానగర్‌లోని పౌరగ్రంథాలయంలో విశ్వ సాహిత్య లలిత కళా వేదిక ఆధ్వర్యంలో గణపతిరాజు ఈశ్వరవర్మ స్మారక సాహిత్య కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. రచయిత డాక్టర్ డి.వి. సూర్యారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య నాగేశ్వరరావు తెలుగు భాష ఔన్నత్యంపై మాట్లాడారు. ప్రధాన వక్త, అనుభవ పాత్రికేయులు జంధ్యాల శరత్‌బాబు 'పత్రికలు.. సారస్వత బాధ్యత' అంశంపై ప్రసంగించారు. వివిధ ప్రక్రియల్లో వస్తున్న రచనలను ప్రచురిస్తూ రచయితలను ప్రోత్సహించడంలో పత్రికలు విశిష్ట భూమిక నిర్వహించాయని తెలిపారు. శేఖరమంత్రి ప్రభాకర్, వి.నాంచారయ్యలను సన్మానించారు. బి.వెంకటరావు, కె.రఘువీర్ పాల్గొన్నారు.

నీటి వృథాపై ప్రశ్నించినందుకు కత్తితో దాడి

» వాచ్‌మన్‌పై కేసు నమోదు

సీతంపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మోటారు వేసి వదిలేస్తే నీరు వృథాగా పోదా? అంటూ మందలించిన వ్యక్తిపై ఆగ్రహించిన ఓ వాచ్‌మన్ అతనిని కత్తితో పొడిచి గాయపరిచాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో శ్రీనివాస్ అర్బన్ అపార్టుమెంట్‌లో సంపత్ మహేశ్వరి (60) అనే వ్యక్తి పైఅంతస్తులో నివాసం ఉంటున్నారు. ఆయన పాలరాతి వ్యాపారి. శుక్రవారం ఉదయం కిందికి దిగి వాచ్‌మన్ జి.చిన్నారావుతో ట్యాంక్‌లో వృథాగా నీరుపోతుందని, ఎందుకు అలా మోటార్ వేసి వదిలేస్తున్నావని మందలించారు. అనంతరం బయటకు వెళ్లిపోయిన ఆయన మధ్యాహ్నం తిరిగి భోజనానికి ఇంటికి వచ్చారు. వాచ్‌మన్ చిన్నారావు అతనిని గమనించి ఉదయం తిట్టావెందుకంటూ గొడవ పడ్డాడు. పూటుగా తాగి ఉన్నావని, గొడవ వద్దని సంపత్ వారించినా వినకపోవడంతో ఇద్దరి మధ్య గొడవ పెరిగింది. అక్కడే పనిచేస్తున్న కార్పెంటర్లు, వాచ్‌మన్ కుటుంబికులు వారిని విడిపించారు. ఇంతలో వాచ్‌మన్ ఇంటిలో ఉన్న కత్తి తెచ్చి సంపత్ మహేశ్వరి కడుపులో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన సంపత్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాచ్‌మన్ చిన్నారావును అదుపులోకి తీసుకున్నారు.

విదేశాల్లో ఉద్యోగం పేరిట బురిడీ!

» పోలీసులకు దంపతుల ఫిర్యాదు
» ఉద్యోగ కన్సల్టెన్సీపై కేసు నమోదు

సీతంపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి తమ వద్ద రూ.లక్షల్లో డబ్బు వసూలు చేసి మోసం చేశారంటూ నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో దంపతులు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లో పిఠాపురం వెంకటరమణ, లావణ్య దంపతులు నివాసం ఉంటున్నారు. కొద్దికాలం క్రితం ఓ దిన పత్రికలో విదేశాల్లో ఉద్యోగ అవకాశాలన్న ప్రకటన ఇచ్చిన కన్సల్టెన్సీని సంప్రదించారు. యూరప్‌లోని మాల్టాలో స్టోర్ క్యాషియర్ ఉద్యోగం ఉందంటూ ఈ దంపతులను కన్సల్టెన్సీ వారు నమ్మించారు. ఈ క్రమంలో ఆ దంపతులు పోర్ట్ స్టేడియం సమీపంలోని ఆ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, రవికుమార్‌లకు ఫోను ద్వారా పలుమార్లు సుమారు రూ.6.20 లక్షలు పంపారు. వీసా వచ్చిందని నమ్మించి లావణ్యను పారిస్ మాల్టాకు పంపారు. అక్కడకు వెళ్లాక ఉద్యోగం లేదని, ఇంటిలో పని (హౌస్ కీపింగ్) చేయాలని చెప్పడంతో ఆమె తన భర్తకు తెలిపింది. మరికొంత మొత్తాన్ని కూడా వారి వద్ద నుంచి కన్సల్టెన్సీ ప్రతినిధులు వసూలు చేశారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన లావణ్య తన భర్తకు తెలపడంతో వెంకటరమణ నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KRISHNA REDDY GINNA (New Name), S/o. Ginna Eswara Reddy, resident of D.No.27-11-122/1, Sundarayya Colony, Srinagar, Gajuwaka, Visakhapatnam, have my name from GINNA KRISHNA (Old Name) to KRISHNA REDDY GINNA (New Name). Henceaftger all my documents and correspondence will continue with my new name KRISHNA REDDY GINNA
AJV_230767

CHANGE OF NAME

I, undersigned BANJARA SUKA DEVI (New Name), previously called BANJARA SUNITHA (Old Name), Resident of H.No.4-5-41, Chandapulavari Street, Woodpeta, Anakapalle Village & Post, Anakapalle Mandal, Anakapalle District - 531001. Have changing my name from BANJARA SUNITHA (old name) to BANJARA SUKA DEVI (New name) shall hence forth I am being called as BANJARA SUKA DEVI (New Name) for all purposes.

PASSPORT LOST

★ I, REDDIPALLI LOKESH KUMAR, S/o. Reddipalli Kanaka Rao, resident of D.No.32-11-1//82, Block No.N3(2), Pavan Midway Residency, Sheela Nagar, BHPV Post, Pedagantyada, have lost my Original Passport bearing No. Z2985329 while I was travelling Sheelanagar to My House by bike. If any found please contact: 7660038919
AJV_204971

TOLET / LONG LEASE

★ TOLET / LONG LEASE MADHURAWADA 1100 sft. Commercial Maruti pdn Paradise Car Shed Junction, HIGHWAY FACING. Preferable for Clinics, Banks, Offices. Cont.: 9440631208
AJV_205207

FLATS FOR SALE

★ గేటెడ్ కమ్యూనిటీ (కె.ఎస్.ఆర్. గ్రీన్ వ్యాలీ) 1545 చ.అ. (నార్త్ ఫేస్) - ఇమ్మీడియేట్ సేల్ - సీరియస్ బయ్యర్స్ ఓన్లీ - డైరెక్ట్ ఓనర్. సంప్ర॥ 9346658900
AJV_205211

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

HOUSE FOR SALE

★ 233 sq.yrds, North Facing House for Sale with 7 Bed Rooms, 4 Bath Rooms, 2 Story at Seethammadhara. Cont.: 7207134455
AJV_205048

For Advertisement Contact :
9963231176, 9966165093

జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం నూతన కార్యవర్గం



కొత్త కార్యవర్గ సభ్యులు వీరే

విశాఖపట్నం స్పోర్ట్సు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక శుక్రవారం పౌర గ్రంథాలయం హాల్లో జరిగింది. నూతన అధ్యక్షునిగా సునీల్ మహంతి, కార్యదర్శిగా భూషణరావు, కోశాధికారిగా టీఎస్ఎన్.మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వి.హనుమంతరావు, ఎ.రమణ, సంయుక్త కార్యదర్శులుగా సీహెచ్ఎంఎస్ఎస్.రావు, బి.వి.దొర, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కెఎస్.చక్రవర్తి, వై.సుధ ఎన్నిక కాగా, టెక్నికల్ చైర్మన్‌గా బి.రామయ్య, సంఘం చైర్మన్‌గా టీఎస్ఆర్.ప్రసాద్ నియమితులయ్యారు. ఈ ఎన్నికలకు ఒలింపిక్ సంఘం విశాఖ ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, రాష్ట్ర బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి జి.చక్రవర్తి, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ప్రతినిధి ఎస్‌కె.మనోహర్ పర్యవేక్షకులుగా, ఎన్నికల అధికారిగా శివవర్మ వ్యవహరించారని నూతన కార్యదర్శి భూషణరావు తెలిపారు.

రాష్ట్రస్థాయి సీనియర్ ట్రయథ్లాన్ చాంపియన్‌షిప్ రేపు

విశాఖపట్నం స్పోర్ట్సు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ట్రయథ్లాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల, మహిళల ట్రయథ్లాన్ చాంపియన్‌షిప్ టోర్నీ ఆదివారం జరగనుందని సంఘం అధ్యక్షుడు డి.ప్రసన్నకుమార్ తెలిపారు. 16 నుంచి 35 ఏళ్లలోపు క్రీడాకారులు 750 మీ. ఈత, 20 కి.మీ సైక్లింగ్, 5 కి.మీ. పరుగు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుతారని పేర్కొన్నారు. బీచ్‌రోడ్డులోని ఆక్వా స్పోర్ట్సు కాంప్లెక్సులో ఈత, బీచ్‌రోడ్డులో సైక్లింగ్, పరుగు పోటీలు జరుగుతాయన్నారు. ఇందులో రాణించిన క్రీడాకారులు త్వరలో జరిగే జాతీయ క్రీడల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికవుతారన్నారు.

గౌరీనగర్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం

కంచరపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 56, 57 వార్డుల సరిహద్దు గౌరీనగర్‌లో శుక్రవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. గతంలో ఈ రోడ్డు మరమ్మతులకు గురై స్థానికులు ఇబ్బంది పడేవారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో నెల క్రితమే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, 57వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పెంటకోట అజయ్‌బాబు పాల్గొన్నారు.

నిబంధనలకు పాతర! అక్రమాల జాతర!!

... 5వ పేజీ తరువాయి

చెప్పినా చెవికి ఎక్కించుకోవడం లేదు.

- ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో డి 33, డి 33 బి, 34, 35 ప్లాట్లకు ఆనుకొని ఉన్న ఏపీఐఐసీ భూమిని ఏఎస్ఎన్ మెగా షాపింగ్ మాల్ యాజమాన్యం ఆక్రమించుకుని తమ వద్ద పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల కోసం టాయిలెట్లు నిర్మించింది. వాటికి సెప్టిక్ ట్యాంక్ గానీ, స్టోరేజీ ట్యాంకు గాని నిర్మించలేదు. పైపులు పెట్టి నేరుగా మురుగు కాలువలోకి వదిలేస్తున్నారు. ఇలాంటి పనుల వల్ల స్థానిక ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఐలా కమిషనర్ చెప్పినా వినడం లేదు.
- మాల్‌కు దక్షిణం వైపు సెట్ బ్యాక్‌లు వదలకుండా నిర్మాణాలు చేపట్టారు.
- ఇది ఏపీఐఐసీ లేఅవుట్. అందులో రోడ్డు నంబరు 12ను రెండు మీటర్లు ఆక్రమించి ప్రహరీ నిర్మించారు. దానిని తొలగించాలని 2024 ఫిబ్రవరి నుంచి ఆగస్టు వరకు అనేకమార్లు నోటీసులు ఇస్తూనే ఉన్నా స్పందించలేదు.
- ఒక పైపులైన్ వేసి దానిని మురుగు కాలువకు కనెక్ట్ చేయడానికి పక్కనే ఉన్న రహదారిని జేసీబీతో ధ్వంసం చేశారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఆ రోడ్డు బాగు చేయలేదు.
- భవనం నిర్మాణం సందర్భంగా రోజూ వెలువడే వ్యర్థ జలాలను రోడ్డుపైకి వదిలేస్తున్నారు. దాంతో ఆ మార్గం అంతా బురదగా మారి వాహన చోదకులు ఇబ్బందిపడుతున్నారు. అలా వ్యర్థ జలాలు బయటకు వదలవద్దని నోటీసులు ఇచ్చినా స్పందించడం లేదు.
- మాల్‌కు సంబంధించిన కాలువ అవుట్‌లెట్ సంపును పక్కనే రహదారిని ఆక్రమించి నిర్మించారు. దానిని తొలగించాలని అక్టోబరు 24న నోటీసులు ఇచ్చారు. స్పందన లేదు.

ఇలా ఇచ్చిన ప్రతి నోటీసును బుట్ట దాఖలు చేస్తూ...అధికారులకు సవాల్ విసురుతున్నారు.

విశాఖ స్మృతిలో మన్మోహన్‌సింగ్

... 5వ పేజీ తరువాయి

మన్మోహన్‌సింగ్ ప్రారంభించారు. యూజీసీ చైర్మన్‌గా మన్మోహన్‌సింగ్...అనేకమంది వర్సిటీ ఆచార్యులు, శాస్త్రవేత్తలతో కలసి పనిచేశారు. సైన్స్ కాంగ్రెస్ సమావేశాల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొని సహచర మిత్రులను పలకరించారు. రెండోసారి ప్రధాని అయిన తరువాత 2009 జూలై 26న భార్యతో కలిసి ఆయన విశాఖపట్నం విచ్చేశారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఐఎన్ఎస్ అరిహంత్‌ను నేవల్ డాక్‌యార్డులో ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను ఆప్యాయంగా పలకరించారని కాంగ్రెస్ నేతలు గుర్తుచేసుకుంటున్నారు. దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసిన మన్మోహన్‌సింగ్ మరణం తీరని లోటని పేర్కొంటూ ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

గొప్ప మానవతావాది: కేఎస్ చలం

ఆర్థిక సంస్కరణలను మానవ అభివృద్ధి క్రమంలో అమలుపరిచిన గొప్ప మానవతావాది మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని, ఆయన మరణం దేశానికి, వ్యక్తిగతంగా తనకు పెద్ద లోటు అని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ ఆచార్య కేఎస్ చలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మిత్రుల ద్వారా తన పరిశోధన వివరాలు తెలుసుకొని రాజ్యాంగ పదవి అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యునిగా నియమించారని పేర్కొన్నారు. తాను ఇన్‌చార్జి చైర్మన్‌గా ఉన్నప్పుడే ఆయన ప్రధాని కావడంతో స్వయంగా కలిసి మాట్లాడానన్నారు. నీలాంటి వారు దేశానికి అవసరమంటూ ప్రోత్సహించారని పేర్కొన్నారు. నేటి దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్ మృతి తీరని లోటని పేర్కొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదుల వెల్లువ

... 5వ పేజీ తరువాయి

22-ఎ-1-సి నుంచి తొలగించారు.

- పెందుర్తి మండలం చినగదిలి, వేపగుంట, పెందుర్తి, వాలిమెరక, నరవ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురయ్యాయని, కొన్నిచోట్ల భవనాలు నిర్మించి విక్రయించేశారని ఫిర్యాదులు వచ్చాయి. గోపాలపట్నం ప్రాంతం నుంచి ఆక్రమణలపై ఫిర్యాదులు అందాయి. మిగిలిన మండలాల్లో ప్రభుత్వ భూములు రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా 22-ఎ నుంచి తమ భూములను మినహాయించాలని ఎక్కువ వినతులు అందాయి.
- గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో దొర్లిన తప్పులపై సదస్సుల్లో ఫిర్యాదులు అందాయి. సర్వే నంబర్లు మార్పు, విస్తీర్ణం తగ్గింపు, ఒకరి పేరు బదులు మరొకరి పేరు నమోదు వంటి అంశాలపై వేలల్లో వినతులు వచ్చాయి. ఇంకా పట్టాదారు పాసుపుస్తకాల జారీ, భూముల మ్యుటేషన్‌లో జాప్యాన్ని నివారించాలని కోరుతూ పలువురు వినతపత్రాలు అందజేశారు.

పీఎఫ్ కోసం ఎదురుచూపు

... 5వ పేజీ తరువాయి

సుమారు రూ.65 కోట్ల వరకూ రావలసి ఉందని చెబుతున్నారు. గత ఏడాది దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి ఇప్పటికీ పార్టు పేమెంట్ కూడా విడుదల కాలేదని ఉద్యోగాల సంఘాల ప్రతినిధి ఒకరు వెల్లడించారు. తమ డబ్బులు తమకు ఇచ్చేందుకు అభ్యంతరమేమిటని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ఆర్జిత సెలవులకు సంబంధించి బకాయిలు విడుదల చేయడం రెండేళ్ల నుంచి ప్రభుత్వం మరిచిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ హయాంలో పట్టించుకోలేదని, కనీసం కూటమి ప్రభుత్వమైన పీఎఫ్ డబ్బులు చెల్లింపునకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

... 5వ పేజీ తరువాయి

తేదీల్లో (ప్రతి మంగళవారం) రాత్రి 8.10 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.05 గంటలకు దువ్వాడ చేరుతుంది. ఇక్కడ నుంచి బయలుదేరి సాయంత్రం 5.45 గంటలకు కటక్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07166 నంబరుతో ఈ రైలు జనవరి 8, 15, 22 తేదీల్లో (ప్రతి బుధవారం) రాత్రి 10.30 గంటలకు కటక్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.35 గంటలకు దువ్వాడ, రాత్రి 9 గంటలకు హైదరాబాద్ చేరుతుంది. సికింద్రాబాద్-బ్రహ్మాపూర్-సికింద్రాబాద్ వయా దువ్వాడ: 07027 నంబరు గల రైలు జనవరి 3, 10 తేదీల్లో (ప్రతి శుక్రవారం) రాత్రి 8.15 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.22 గంటలకు దువ్వాడ, మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మాపూర్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07028 నంబరుతో ఈ రైలు జనవరి 4, 11 తేదీల్లో సాయంత్రం 4.45 గంటలకు బ్రహ్మాపూర్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11.35 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.

అంగన్‌వాడీ కేంద్రాలకు తగ్గిన గుడ్ల సరఫరా!

... 5వ పేజీ తరువాయి

ఇండెంట్ పెట్టాలి. ఆ మేరకు గుడ్లు, పాలు, చిక్కీలు వంటివి కేంద్రాలకు సరఫరా చేయాలి. రెండు నెలల నుంచి ఇండెంట్ పెట్టిన మేరకు సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్టు సిబ్బంది చెబుతున్నారు. ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసినా స్పందనలేదని టీచర్లు పేర్కొంటున్నారు. జిల్లాలోని 776 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో సుమారు 17 వేల మంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఉంటున్నారు. వీరికి నెలకు 25 చొప్పున గుడ్లు ఇస్తారు. నెలకు 20 లక్షల గుడ్లు వరకూ కాంట్రాక్టర్ సరఫరా చేయాలి. అయితే, రెండు నెలల నుంచి ఈ సంఖ్య చాలా తగ్గిందంటున్నారు. అంగన్‌వాడీ టీచర్ల గ్రూపుల్లో ప్రస్తుతం గుడ్ల సరఫరాపై చర్చ సాగుతోంది. తమకు ఎన్నెన్ని గుడ్లు తక్కువగా వచ్చిందీ టీచర్లు గ్రూపులో పోస్టు చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపించాలని కోరుతున్నారు.

బీసీపై యార్డులో మాక్ డ్రిల్

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : విశాఖ స్టీల్‌ప్లాంట్ బీసీపై యార్డ్‌లో శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. భూకంపాలు సంభవించినప్పుడు, ప్రకృతి వైపరీత్యాలసమయంలో ఏవిధంగా బయటపడాలో అనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈమేరకు బీసీపై యార్డ్‌లో భవనం కూలిందన్న సమాచారంతో స్థానిక పోలీసులు, సీఐఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, ఉక్కు అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బిల్డింగ్‌లో గాయపడిన వారికి చాకచక్యంగా బయటకు తీసుకువచ్చారు. అయితే ఈ మార్గంలో వెళ్లిన ఉద్యోగులు, కార్మికులకు ఇదంతా మాక్ డ్రిల్ అని తెలియక భయాందోళనకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో విశాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.సురేష్, స్టీల్‌ప్లాంట్ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ నేత సూర్య మృతి



అగనంపూడి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 79వ వార్డు పరిధి పాత అగనంపూడికి చెందిన టీడీపీ నేత బొబ్బరి సూర్యనారాయణ (సూర్య) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. తొలి నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. వార్డు టీడీపీ కమిటీ కార్యదర్శిగా, ఉక్కు ఏఐటీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శిగా, స్థానిక సీడబ్ల్యూసీ కమిటీ సభ్యునిగా సేవలు అందించారు. సూర్యనారాయణ భౌతికకాయాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

అగనంపూడి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 85వ వార్డు పరిధి పెదమడకలో చేపడుతున్న రామాలయం నిర్మాణానికి సమాచార హక్కు చట్టం ఉద్యమకర్త పట్టా రామఅప్పారావు తన వంతు సాయంగా రూ. 10 వేలు విరాళం అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును శుక్రవారం కమిటీ ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మోటూరి వెంకటరమణ, గుదే సుశీలగజేంద్రరరావు, మజ్జి శ్రీను, అమరపిన్ని గోవింద్, వి.నారాయణరావు పాల్గొన్నారు.

ఫ్లాగ్ డేకు డీఏవీ స్కూల్ ఫండ్



ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఫ్లాగ్ డేకు స్టీల్‌ప్లాంట్ డీఏవీ స్కూల్ యాజమాన్యం ముందుకు వచ్చి ఫండ్ ఇచ్చింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎక్స్ సర్వీస్‌మెన్ వేల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు స్కూల్ యాజమాన్యం పదకొండు వేలు రూపాయలు అందజేసింది. సైనికులపై గౌరవంతో విరాళం ఇవ్వటంతో అసోసియేషన్ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌రావు, కార్యదర్శి మహేష్, సభ్యులు శివగణేశ్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బచ్చలమల్లి :** సంగం, రమాదేవి, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)
- **విడుదల-2 :** శ్రీకన్య, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని(గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **యుఐ :** శారద, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక)
- **ముఫాసా:** జగదాంబ, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-2 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **పుష్ప-2 :** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32,టమాటా 20,వంకాయలు (తెలుపు) 34,వంకాయలు (నలుపు) 50, బెండకాయలు 30, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 40, బీరకాయలు 52, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 14, క్యాబేజీ 24, క్యారెట్ 40 దొండకాయలు 44, బంగాళదుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 100, అల్లం (పాతది) 50, బరబాటి 42, ముల్లంగి 20, నిమ్మకాయలు(కిలో) 65, గోరుచిక్కుడు 30 దోసకాయ 28, వెల్లుల్లి (పెద్దవి) 280, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 50, పొటల్స్ 60, కీరదోస 34,కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 44, చిలగడదుంపలు 40, కంద 60, దేముడు చిక్కుడు 40, కొండ ఉసిరి 55, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర 4, పాలకూర 4, తోటకూర 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	600
విజయనగరం	604
శ్రీకాకుళం	604

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	100
ఫారం ధర	120
విత్ స్కిన్	210
స్కిన్‌లెస్	220

పారదర్శక పాలనే ప్రభుత్వ లక్ష్యం

▸ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాస్, వేదికపై తహసీల్దార్ శ్రీవల్లి, కార్పొరేటర్ ముత్యాలునాయుడు

కూర్మన్నపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అవినీతి, అక్రమాలు లేని పారదర్శక పరిపాలన అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ 88వ వార్డులోని మంగళపాలెంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు చక్కని వేదికలు అన్నారు. భూముల కంప్యూటరీకరణ, సర్వే తదితర సమస్యలపై వినతులు అందజేస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించేటప్పుడు వినతులు ఇచ్చిన వారితో మాట్లాడాలని సూచించారు. గాజువాక మండల తాహసీల్దార్ తోట శ్రీవల్లి మాట్లాడుతూ 66 అర్జీలు వచ్చాయనీ, అతి తొందర్లో వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, టీడీపీ 68వ వార్డు ఇన్‌చార్జ్ నల్లూరు సూర్యనారాయణ, కూటమి నాయకులు గంధం వెంకటరావు, రమణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేదిక పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్‌కు వినతి



కార్పొరేటర్ లక్ష్మీబాయికి వినతపత్రం అందజేస్తున్న దృశ్యం

పెదగంట్యాడ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 75వ వార్డు నెల్లిముక్కు స్టేజీ మొదటి అంతస్తును సత్వరమే పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామపెద్దలు శుక్రవారం వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయికి వినతపత్రం అందజేశారు. శ్రీ పెంటమాంబ అమ్మవారి వార్షిక ఉత్సవాలు ఉగాదికి ప్రారంభం కానున్నాయని, ఉత్సవాల నిర్వాహణ అంతా ఇదే స్టేజీ వద్ద జరుగుతాయని అందువల్ల దీన్ని నిర్మాణపనులు త్వరితంగా పూర్తి చేయాలని కోరారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో గ్రామపెద్దలు గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి సత్యారావు, అప్పలరెడ్డి, పులి వెంకటరమణారెడ్డి, యెల్లేటి శ్రీనివాసరావు, పిట్టకుంచారావు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి : ఎల్లాజీ

కూర్మన్నపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రతి కార్యకర్త బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బొండా ఎల్లాజీ అన్నారు. జీవీఎంసీ 86వ వార్డు భరత్ నగర్‌లో శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడిగా చేబ్రోలు అశోక్‌ను ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో వెంకట్రావు, అప్పారావు, అప్పలరాజు,విజయ, నీలవేణి, ఈశ్వరి,లావణ్య, అజయ్,చైతన్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ (అదనపు బాధ్యత) ఎ.కె.సక్సేనా

స్టీల్‌ప్లాంటు వార్షిక సర్వసభ్య సమావేశం

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్‌ప్లాంట్ 42 వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సీఎండీ (అదనపు బాధ్యత) ఎ.కె.సక్సేనా సంస్థ పనితీరుపై సమీక్షించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో తీసుకున్న వ్యూహాత్మక చర్యలను వివరించారు. ఉత్పత్తిలో సాధించిన విజయాలను వివరిస్తూ ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు.సంస్థకు పూర్వ వైభవమే లక్ష్యంగా ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. సమావేశంలో డైరెక్టర్‌లు సురేష్ చంద్ర పాండే(పర్సనల్), సీహెచ్‌ఆర్‌వీజీకె.గణేష్ (ఫైనాన్స్), జీవీఎస్ ప్రసాద్ (కమర్షియల్), ఉక్కు మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సంజయ్‌రాయ్ పాల్గొన్నారు.

29న జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు జిల్లాలో జనవరి 3 నుంచి నిర్వహించనున్న 50వ అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొనే విశాఖ జిల్లా జట్లను ఈ నెల 29న ఎంపిక చేయనున్నట్లు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఉరుకూటి శ్రీనివాసరావు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కోటీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గాజువాక హైస్కూల్ మైదానంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచే జరిగే ఈ ఎంపిక పోటీలకు 20 ఏళ్లలోపు బాలబాలికలు అర్హులని తెలిపారు. బాలురు 70 కిలోలు, బాలికలు 65 కిలోల లోపు బరువు ఉండాలన్నారు. వయస్సు ధ్రువీకరించే పత్రం, ఒరిజినల్ ఆధార్ కార్డుతో ఈ పోటీలకు హాజరు కావాలని వారు కోరారు. ఆసక్తి గల వారు ఫోన్ : 76800 05666లో సంప్రదించాలని కోరారు.

మహిళల ఆరోగ్యంపై అవగాహన



అగనంపూడి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 79 వార్డు పరిధికొండయ్యవలస అంగన్‌వాడీ కేంద్రంలో ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. బాలింతలు, గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కే. కనకలక్ష్మి, సాయికష్ణ, అంగన్‌వాడీలు సుభ, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గంజాయి రవాణాపై ఉక్కుపాదం : డీసీపీ మేరీ ప్రశాంతి



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ మేరీ ప్రశాంతి

కూర్మన్నపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులందరూ ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని జోన్-2 డీసీపీ మేరీ ప్రశాంతి సూచించారు. శుక్రవారం ఆమె దువ్వాడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌లో పెండింగ్ ఫైళ్లు, కేసుల వివరాలను సీఐ కె.మల్లేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సూచనలు, సలహాలను ఇచ్చారు. సైబర్ నేరాలపై, ట్రాఫిక్ నియమ నిబంధనలు, సీసీ కేమెరాలను ప్రతి అపార్ట్‌మెంట్‌లోనూ ఏర్పాటు తదితర విషయాల పై ప్రజలకు అవగాహన కల్పించాని సూచనలు ఇచ్చారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలును పరిష్కరించుకొనేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ పై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



కొత్తపాలెం శివారు పొలాల్లో దట్టంగా ఉన్న మంచు

శివారు ప్రాంతాల్లో దట్టంగా మంచు

గోపాలపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గోపాలపట్నం శివారు ప్రాంతాల్లో మూడు రోజులుగా దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఉదయం 8 గంటల వరకూ మంచు తెరలు తొలగడం లేదు. ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో ఉన్న కొత్తపాలెం గ్రామం నుంచి నరవ గ్రామానికి వెళ్లే రహదారిలో పంట పొలాలు ఎక్కువగా ఉండడంతో పాటు మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ కాలువ ఉండడంతో ఈ ప్రాంతాల్లో మంచు దట్టంగా కురుస్తోంది. గోపాలపట్నం పరిసరాలతో పోలిస్తే వ్యవసాయ క్షేత్రాలకు సమీపంలో ఉన్న కొత్తపాలెం శివారు, కోట నరవ, నరవ ప్రాంతాల్లో వాతావరణం భిన్నంగా కనిపిస్తుంది. మంచు వల్ల ఉదయం ఎనిమిది గంటల వరకూ రహదారి కనిపించడం లేదు. వాహనదారులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. పొగ మంచు ధాటికి ఉదయం వేళలో వాకింగ్‌కు వెళ్లే వారు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు.

బీరు బాటిల్‌తో దాడి

మల్కాపురం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అద్దెకు తీసుకున్న ఆటో కోసం అడిగినందుకు ఓ వ్యక్తి బీర్ బాటిల్‌తో దాడి చేశాడు. త్రినాథ్‌పురంలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. ప్రకాశనగర్ ప్రాంతానికి చెందిన నరేశ్‌కుమార్ ఇటీవల రుషి సంతోష్‌కుమార్ వద్ద ఆటోను అద్దెకు తీసుకున్నాడు. కొద్దిరోజులుగా నరేశ్ ఆటో అద్దె ఇవ్వలేదు సరికదా, ఆటో ఎక్కడ ఉందని అడిగితే మాయ మాటలు చెప్పి తప్పించుకొని తిరుగుతున్నాడు. గురువారం రాత్రి త్రినాథ్‌పురం జంక్షన్ వద్ద సంతోష్‌కుమార్‌కు నరేశ్ ఎదురుపడడంతో ఆటో కోసం అడిగాడు ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో నరేశ్ తన వద్ద ఉన్న బీరు బాటిల్‌తో సంతోష్‌కుమార్ పొట్టలో పొడిచాడు. దీంతో అతనికి తీవ్ర గాయమైంది. ఘర్షణలో నరేశ్ కూడా గాయపడ్డాడు. ఇంత గొడవ జరిగినప్పటికీ నరేశ్ తనకు ఏమీ తెలియనట్టు మల్కాపురం పోలీసు స్టేషన్‌కు వెళ్లి తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని తెలిపారు. అతను వెళ్లిన కొంతసేపటికి సంతోష్‌కుమార్ కూడా స్టేషన్‌కు వచ్చి గొడవ గురించి వివరిస్తూ పొట్టపై గాయాన్ని చూపించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు సీఐ విద్యాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

42 అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం

వెంకోజీపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిందని చైర్మన్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఏజెండాలోని 45 అంశాల్లో 15, 16, 39 వాయిదా వేసి, మిగిలిన 42 అంశాలను సభ్యులు ఆమోదించారన్నారు. అంతకుముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు చైర్మన్‌తో సహ సభ్యులంతా సంతాపం తెలిపి, మౌనం పాటించారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

విద్యుత్ చార్జీలు తగ్గించాలి : వైసీపీ



పెందుర్తి : కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజు

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ గాజువాక శాఖ ఆధ్వర్యంలో బీహెచ్‌పీవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట శుక్రవారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే ప్రజలపై చార్జీల భారం మోపడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, నాయకులు తిప్పల దేవన్‌రెడ్డి, గుడివాడ లతీశ్, ఉరుకూటి చందు, శ్రీను, చినతల్లి, సన్యాసిరావు పాల్గొన్నారు.

పెందుర్తి : విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ నాయకులు మండల కేంద్రంలో పోరుబాట చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ముందుగా రాంపురంలో ఉన్న పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌కు చేరుకుని, ఆందోళన నిర్వహించారు. ఫ్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఏడీఈకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పిలి దేవీ కనకరాజు, పెందుర్తి, పరవాడ, సబ్బవరం ఎంపీపీలు మదుపాడ నాగమణి, పైల వెంకటలక్ష్మీ శ్రీనివాసరావు, బోకం రామునాయుడు, నాయకులు గండి రవికుమార్, బయిలపూడి భగవాన్ జయరామ్ పాల్గొన్నారు.

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం వైసీపీ నాయకులు మల్కాపురం నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వీవీ సురేశ్, గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, 61వ వార్డు వైసీపీ అధ్యక్షుడు గొట్టుముక్కల వెంకట సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు : ఏవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పెందుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఏఓ దుర్గాప్రసాద్ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన రైతన్నకు తీరని క(న)ష్టం' కథనానికి ఆయన స్పందించారు. ఈమేరకు పలు గ్రామాల్లో సిబ్బందితో కలిసి పర్యటించారు.వరి పంటకు కలిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తడిసిన వరిపై అంచనా వేశారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం మార్గదర్శకాలు నివేదిక రూపొందిస్తున్నట్టు చెప్పారు.

విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు

పెందుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రశాంతినగర్ సమీపం సాయిదివ్యనగర్‌కు చెందిన అల్లుబోయిన ఉమ (40) ఇంటి మేడపై కుండీలోని పూలను కోసే క్రమంలో సమీపంలో ఉన్న విద్యుత్ తీగలకు చేయి తగలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే స్థానికులు ఆమెను ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొత్తూరు, డిసెంబరు (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం చింతనిప్పుల అగ్రహారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా భార్య, పిల్లలు స్వల్పంగా గాయపడ్డారు. వేపగుంటకు చెందిన ముద్దాడ రాజేంద్ర(35)భార్య, కుమారుడు, కుమార్తె కలిసి ద్విచక్రవాహనంపై ఒంపోలు వెళుతున్నాడు. దారిలో సీహెచ్ఎన్ అగ్రహారం వద్ద జాతీయ రహదారిపై ఆకస్మికంగా కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడిపోయారు. రాజేంద్ర తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య, పిల్లలకు స్వల్పంగా గాయాలయ్యాయి. వీరు విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఆలయాల్లో చామంతి, తులసి పూజలు



లక్ష చామంతులతో పూజలు అందుకుంటున్న గాయత్రీమాత

ఆటోనగర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 86వ వార్డు వాతవాహననగర్‌లోని శ్రీవేదమాత గాయత్రీదేవి ఆలయంలో మార్గశిరమాసం శుక్రవారం భక్తుల స్వహస్తాలతో సామూహికంగా చామంతుల పూజలను నిర్వహించారు. జీవీఎంసీ 88వ వార్డు గ్రీన్ సిటీ శ్రీదేవి, భూదేవి సమేత వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఇరగవరపు శ్రీధర్ స్వామి, వాసు స్వామి శిష్య బృందం పర్యవేక్షణలో మార్గశిర మాసం శుక్రవారంను పురస్కరించుకొని శ్రీవారికి బంగారు వెండి ఆభరణాలతో విశేష అలంకరణ, లక్ష తులసి పూజలు నిర్వహించారు. గ్రీన్ సిటీ పురవీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగించారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టరు బండి సురేష్ కుమార్, పద్మజ, వీవీ కృష్ణారావు, రాజ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

పెదగంట్యాడ, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటని ఏపీసీసీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి తరం రాజకీయ నాయకుల్లో ఆయన మిస్టర్‌క్లీన్‌గా నిలిచారని పేర్కొన్నారు. ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.

మల్కాపురం : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రీహరిపురం జీవీఎంసీ ఆస్పత్రి వద్ద పారిశ్రామిక ప్రాంతం కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భారత్‌దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పలు సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక పురోగతిని సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాకరపు నూకరాజు, నడుపూరు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సుకు ప్రాధాన్యం

గాజువాక, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అసంఘటిత రంగాల కార్మికుల శ్రేయస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయని బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. గాజువాక ప్రాంతా ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి కష్టం వచ్చిన అండగా ఉంటామన్నారు. గాజువాకలో యూనియన్ భవన నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పలు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గొలగాని నాయుడు, సురేష్, జగదీష్, అప్పలరెడ్డి, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఉక్కు ఆస్పత్రి 33వ వార్షికోత్సవం

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఉక్కు పరిశ్రమలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఉక్కు ఆస్పత్రి అందిం చే వైద్యసేవలు అమోఘమని మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్టు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.మురళీకృష్ణ అన్నారు. ఉక్కు ఆస్పత్రి 33వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఆస్పత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లో విధులు నిర్వహించే ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ చాలా ముఖ్యమని, ఎప్పుడు ఏ విధంగా ఉంటుందో తెలుసుకొని వైద్యులుసేవలందించాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి హెచ్‌వోడీ డాక్టర్ జేఎన్ సారంగి మాట్లాడుతూ ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ములగాడలో రెవెన్యూ సదస్సు

మల్కాపురం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గాజువాక ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న శ్రీకృష్ణయాదవ సంఘం (జీవీఎంసీ సామాజిక భవనం) కార్యాలయంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు ములగాడ తహసీల్దార్ భుజంగరావు తెలిపారు. మండల ప్రజలు సదస్సుకు హాజరై భూసమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

95, 97 వార్డుల బీజేపీ అధ్యక్షుడిగా సతీశ్

పెందుర్తి రూరల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 95, 97వ వార్డుల బీజేపీ కార్యవర్గ సభ్యుల ఎన్నిక సుజాతనగర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈమేరకు అధ్యక్షుడిగా చిక్కాల సతీశ్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా రిటర్నింగ్ అధికారి పట్టాభి ప్రసాద్, మండల రిటర్నింగ్ అధికారి గొర్లె రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో పార్టీ మాజీ అధ్యక్షుడు చిట్టిబోయిన శంకర్, సతీశ్ పేరు ప్రతిపాదించగా క్రియాశీలక సభ్యురాలు తేలు పార్వతి బలపరిచారు.నూతన మండల ప్రతినిధిగా చిట్టిబోయిన శంకర్ ఎన్నికయ్యారు.

వైభవంగా ధనుర్మాసోత్సవాలు

పెందుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంకటాద్రి శిఖరంపై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు, అనంతరం వజ్రకవచ అలంకరణ చేసి భక్తులకు దర్శనాలు కల్పించారు. అలాగే గోదాదేవి అమ్మవారికి కుంకమార్చన చేసి, తిరుప్పావై 12వ పాశురాన్ని విన్నవించారు. సరిపల్లి రామాలయంలో కూడా ధనుర్మాసోత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. ప్రతిరోజూ భక్తులు గ్రామపుర వీధుల్లో మేలుకొలుపు నిర్వహిస్తున్నారు.


ఎస్ఆర్‌పురంలో రెవెన్యూ సదస్సు



సదస్సుకు హాజరైన తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీపీ నాగమణి

పెందుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎస్ఆర్ పురంలో సర్పంచ్ దూది విజయలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మదుపాడ నాగమణి, తహసీల్దార్ ఆనంద్‌కుమార్ భూ సమస్యలకు సంబంధించి స్థానికుల నుంచి 23 అర్జీలు స్వీకరించారు ఇందులో ఆర్ఓఆర్‌కు సంబంధించి 9, ఎఫ్ లైన్ 10, ఆక్రమణలకు సంబంధించి నాలుగు దరఖాస్తులు వచ్చాయి.

అనంతునికి నవనీత ఉత్సవం



పద్మనాభం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం అనంత పద్మనాభునికి నవనీత ఉత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా గోదాదేవి, వేణుగోపాలస్వామిలకు విశేష అర్చనలు, బేడాసేవ చేశారు.ఆ తరువాత వేదపండితుల ఆధ్వర్యంలో కుంతీమాధవస్వామి మూలవిరాట్టును వెన్నతో అలంకరించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనం కల్పించారు. ఉత్సవానికి, ప్రసాద వితరణకు సీహెచ్ చిన్నబ్బాయి, పి.రమణ, పి.సూరిబాబు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, కె.పద్మ, నగేష్‌కుమార్, పాప, లక్ష్మి, ఈఓ నానాజీబాబు ఎర్నాయుడు, పద్దు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కెరటాలపై సయ్యాట!



వారంతా మత్స్యకార చిన్నారులు. సముద్రంతో వారి బంధం విడదీయరానిది. తల్లిదండ్రులతో పాటు సంద్రంలోని అలలతో సయ్యాటలాడడం అలవాటే. పెదజాలారిపేట తీరంలో శుక్రవారం పలువురు చిన్నారులు ఇలా అలలపై చిన్నపాటి చెక్కలతో సర్ఫింగ్ చేయడం చూపరులను ఆకట్టుకుంది. సాధారణంగా సర్ఫింగ్ చేయాలంటే పరికరాలు, దుస్తులు అవసరం. కానీ సంద్రమే జీవనంగా సాగే చిన్నారులు చెక్కలను వినియోగించి సరదాగా సర్ఫింగ్ చేయడం విశేషం.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి







ఆమె గజ్జె కడితే... పురస్కారమే!

కూచిపూడి నృత్యంలో అపర్ణ అద్భుత ప్రతిభ

- తొమ్మిదో ఏటలోనే అరంగేట్రం
- 16 ఏళ్లకే వందలాది ప్రదర్శనలు
- ఉత్తమ ప్రదర్శనలకు అవార్డులు

(మధురవాడ, ఆంధ్రజ్యోతి)

చిన్నప్పటి నుంచి ఆమెకు నృత్యమంటే ప్రాణం. తొమ్మిదో ఏటనే గజ్జెకట్టి కూచిపూడి నృత్యంలో అరంగేట్రం చేసింది. పదహారేళ్ల ప్రాయానికే వందలాది ప్రదర్శనలిచ్చి ఉత్తమ కళాకారిణిగా అవార్డులు, రివార్డులు అందుకుంది. చదువుతో పాటు కళారంగంలో రాణిస్తూ ఎన్నో బిరుదులు సాధించింది మధురవాడ పిలకవానిపాలేనికి చెందిన ఎస్.ఎస్.బి.అపర్ణ.

మధురవాడ సమీప పిలకవానిపాలేనికి చెందిన శ్రీదేవి, జనార్దనరావు దంపతులకు 2008 ఆగస్టులో జన్మించిన అపర్ణ తొమ్మిదో ఏట నుంచి కూచిపూడి నృత్యాభ్యాసం ప్రారంభించింది. తండ్రి వ్యాపారి కాగా తల్లి గృహిణి. చిన్నప్పటి నుంచి నాట్యంపై అమిత ప్రేమ ఉన్న తమ కుమార్తెకు నృత్యంలో శిక్షణ ఇప్పించారు. నగరంలోని నేవీచిల్డ్రన్స్ స్కూల్‌లో ప్లస్‌వన్ చదువుతున్న అపర్ణ గత ఏడాది పదోతరగతి పరీక్షల్లో 75 శాతం మార్కులు సాధించింది. విజయనగరం సంగీత కళాశాల నుంచి కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు చేసింది. ఎన్‌సీసీలో ఎ సర్టిఫికెట్ పొందింది. ఈమెకు ఇటీవల బెంగళూరుకు చెందిన ఓ సంస్థ కూచిపూడి మరకత



సౌత్‌ఇండియా ఉమెన్ ఎచీవర్ అవార్డుతో అపర్ణ

మణి సౌత్‌ఇండియా ఉమెన్ ఎచీవర్ అవార్డు ఇచ్చి గౌరవించింది. ఏడేళ్లుగా దేశంలోని అనేక ప్రాంతాల్లో సుమారు 500కు పైగా ప్రదర్శనలు ఇచ్చి ప్రముఖుల మన్ననలు అందుకుంది.

అనేక అవార్డులు

అపర్ణ ఏడేళ్లలో వందకు పైగా అవార్డులు, రివార్డులు సాధించింది. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్, మ్యూజిక్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, ఎక్సలెన్సీ బుక్ ఆఫ్ రికార్డు, సౌత్ ఇండియా ఆర్ట్స్ అండ్ కల్చర్ బుక్ ఆఫ్ రికార్డుల్లో పేరు సంపాదించింది. నాట్యబాల, నాట్య కుసుమ, స్వామి వివేకానంద కళా పురస్కారం, గరుడకీర్తి, నృత్య ప్రతిభ, ఉగాది పురస్కారాలు అందుకుంది. అలాగే శివనంది, నాట్యకిన్నెర, నాట్యసాధక్, కీర్తికిరణం, నాట్యకౌముది, భారత కళాతిలక్, ఇందిరా ప్రియదర్శిని, నాట్యకళామయూరి, నాట్యశిరోమణి వంటి బిరుదులు పొందింది. రామ్‌చరణ్ ట్రోఫీలో ప్రత్యేక జ్యూరీ అవార్డు, మిలాన్-2023, 2024 అవార్డులతో పాటు ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శత జయంత్యుత్సవాల్లో ప్రదర్శనలిచ్చి మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా సత్కారం పొందింది.



అపర్ణ

GOVERNMENT OF ANDHRA PRADESH SAMAGRA SHIKSHA, VISAKHAPATNAM
TENDER NOTICE
Tender Notice No.1/APSS/VSP/ROP/2024-25/Date: 26.12.2024
Sealed Tenders are invited for the Supply installation and maintenance of RO Plants (Drinking water purification systems) in the 37 government hostels designated for BC and SC welfare hostels in Visakhapatnam District. i.e., from 27.12.2024 to 02-01-2025. The tender document is available at The Executive Engineer O/o. the Additional Project Coordinator, A.P.Samagra Shiksha, D.No.29-42-21, SBI Colony, OPP: District Court, Visakhapatnam - 530020 Andhra Pradesh. The cost of Tender document for the cost of tender schedules Rs.20,000/- (non-refundable) and Rs.73,100/- 1% E.M.D in the form of demand draft in favour of The Executive Engineer, A.P. Samagra Shiksha, Visakhapatnam. The tender schedule is as follows:
For details Contact : 9885133352
Sd/- The EXECUTIVE ENGINEER, A.P. Samagra Shiksha, Visakhapatnam.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 43-40-41, ఫస్ట్ ఫ్లోర్, మెయిన్‌రోడ్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016
స్థిర ఆస్తులు అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(అనుబంధం - IV-A) (నియమావళి యొక్క రూలు 8 (6) చూడండి)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు -2002తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమావళి -2002 యొక్క 8 (6) రూలు పరిధిలో స్థిరాస్తులు అమ్మకం కొరకు బహిరంగ వేలం ప్రకటన.
ఈ దిగువ వివరించిన సెక్యూర్డ్ క్రెడిటర్‌నకు తనఖా పెట్టిన / స్వాధీనపరచిన స్థిరఆస్తులు, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపునామం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా / భౌతికంగా (ఏదివర్తిస్తే అది) తేది. 29.08.2022న స్వాధీన పరచుకోబడిన స్థిర ఆస్తులు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి చెల్లించవలసిన బకాయి మొత్తములు రూ.3,57,97,668/- (మూడుకోట్ల యాభైఏడు లక్షల తొంభైఏడు వేల ఆరువందల అరవైఎనిమిది రూపాయలు మాత్రమే) మెసర్స్ సాయి గుణేష్ మోటార్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్స్ దుబాసి రమేష్ మరియు సుంకరి జ్యోతి రుణగ్రహీత (లు) మరియు దుబాసి రమేష్ మరియు సుంకరి జ్యోతి హామీదారులు నుండి వసూలు చేయుటకొరకు "ఎక్కడ ఉన్నవి అక్కడ" "ఏమివుంటే అది" మరియు "అక్కడ ఏమిఉంటే అవి" పద్ధతిపైన తేది. 29.01.2025న విక్రయించబడునని ఈ ప్రకటన మూలముగా యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియపరచటమైనది. రిజర్వు ధర రూ.44,36,000/- (నలభైనాలుగు లక్షల ముప్పైఆరువేల రూపాయలు మాత్రమే) మరియు చెల్లించవలసిన బయానా రూ.8,87,200/- (20%). ఇదివరకు అనగా తేది. 22-06-2024న వేలం షెడ్యూల్ చేయబడి, ఋణగ్రహీత అభ్యర్థన మేరకు నిలుపుదల చేయబడింది. కానీ ఋణగ్రహీత చెల్లించవలసిన మొత్తంను చెల్లించనందున తిరిగి 29.01.2025 తేదీన వేలం వేయుటకు ప్రకటన జారీచేయడమైనది.
అయిటం నెం. 1: GVMC మరియు మధురవాడ SRO పరిధిలోని మధురవాడ గ్రామం, రేవళ్ళపాలెం సర్వే నెం.209లో విస్తరించియున్న R.K. రెసిడెన్సీ, రెండవ ఫ్లోర్‌లోని 870 చ.అడుగులు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకుని) నివేశన ప్లాట్ నెం.306తోపాటు మొత్తం విస్తీర్ణం 1048.43 చ.గజాలలో అవిభాజ్యపు మరియు నిర్దిష్టపరచని 33 చ.గజాలు విస్తీర్ణపు స్థలం సంపూర్ణ ఆస్తికి సరిహద్దులు: తూర్పు: పులపర్తి రామ్‌ప్రశాంత్ కుమార్‌కు చెందిన భూమి. దక్షిణం: సిహెచ్. చక్రధరరావుకు చెందినభూమి, పడమర: ఇల్లిపిల్లి వెంకటరావుకు చెందిన ఇల్లు మరియు భూమి, ఉత్తరం: 40 అడుగుల రోడ్డు. ప్లాట్ నెం.306 సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి నడవ మరియు మెట్లు, దక్షిణం: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్, ఉత్తరం: ప్లాట్ నెం.305. విలువ: రూ.24,36,000/-
అయిటం నెం.2: విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి SRO, ఎస్.రాయవరం మండలం, తిమ్మాపురం పంచాయతి, తిమ్మాపురం గ్రామం సర్వే నెం. 49/3 తిమ్మాపురం పంచాయతీ లేఅవుట్ అప్రూవల్ నెం.78/2011 నందు ఎ.0.95 సెంట్లు మరియు కోనవానిపాలెం 5వ వార్డులో ఇతరుల భూమి లేఅవుట్ ప్లాట్స్ నెంబర్లు 6 మరియు 7 సరిహద్దులు: ప్లాట్ నెం.6: విస్తీర్ణం 200 చ.గజాలు లేదా 167.00 చ.మీటర్లు ఖాళీ నివేశన స్థలం సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 5, దక్షిణం: ప్లాట్ నెం. 7, పడమర: పుంత రోడ్డు, ఉత్తరం: లే అవుట్ రోడ్డు. ప్లాట్ నెం. 7: విస్తీర్ణం 200 చ.గజాలు లేదా 167.00 చ.మీటర్లు ఖాళీ నివేశన స్థలం సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 8, దక్షిణం: లే అవుట్ రోడ్డు, పడమర: పుంత రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 6. విలువ: రూ.20,00,000/-
అమ్మకం నియమ నిబంధనలు కొరకు దయచేసి సంప్రదించండి: అధీకృత అధికారి
తేది: 28-12-2024
స్థలం: విశాఖపట్నం
వేలం నిర్వహించు ప్రదేశం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ , మొదటి అంతస్థు , ఆది ప్లాజా మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా, ఉషోదయ జంక్షన్, ఎం.వి.పి కోలని , విశాఖపట్నం - 530017 సెల్: 9849981254

ఉద్రిక్తతకు దారితీసిన శిశువు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ
- ఘోషాస్పత్రి సూపరింటెండెంట్‌తో శిశువు కుటుంబసభ్యుల వాగ్వాదం



పసికందు తల్లి గాయత్రితో మాట్లాడుతున్న వైద్యులు

జగదాంబ కూడలి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విక్టోరియా (ఘోషా) ఆస్పత్రిలో జన్మించిన మగ శిశువు మృతి చెందడం ఉద్రిక్తతకు దారితీసింది. వైద్యుల నిర్లక్ష్యంతో మృతిచెందాడని ఆరోపిస్తూ బాధిత కుటుంబసభ్యులు ఆరోపించి, ఆందోళనకు దిగడంతో సూపరింటెండెంట్ డాక్టర్ ఉషాప్రసాద్ వారిని తన చాంబరుకు పిలిపించి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వారు ఆమెతో వాగ్వాదానికి దిగారు. వైద్యులు రాత్రి సమయంలో అందుబాటులో లేకపోవడంతోనే శిశువు మృతి చెందాడన్నారు. వైద్యవర్గాలతో చర్చలు జరిపిన తర్వాత కేజీహెచ్ మార్చురీలో ఉన్న పసికందును తీసుకువెళ్లారు. శిశువు తండ్రి ఆవుల శరత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 19న తన భార్య ప్రసవం కోసం ఘోషాస్పత్రికి రాగా 22న ఉదయం శస్త్రచికిత్స చేసి మగ బిడ్డను తీశారు. పసికందు ఉమ్మనీరు మింగడంతో ఎస్ఎన్‌యూ వార్డులో చేర్పిం చికిత్స అందించారు. గురువారం అర్ధరాత్రి ఆరోగ్యం విషమించడంతో కేజీహెచ్‌లోని ఎన్ఆర్‌సీయూ వార్డుకు తరలించారు. కొద్ది సేపటికి కన్నుమూశాడు. అయితే ఆవుల గాయత్రికి సాధారణ ప్రసవం కోసం చూశామని, వీలుకాక సిజేరియన్ చేశామని సూపరింటెండెంట్ డాక్టర్ ఉషాప్రసాద్ తెలిపారు. ఉమ్మనీరు మింగడంతో ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ కారణంగా ఎస్ఎన్‌యూలో చేర్చామన్నారు. గురువారం అర్ధరాత్రి ఆరోగ్యం క్షీణించడంతో కేజీహెచ్ పిల్లల వార్డుకు తరలించారన్నారు. మృతికి కారణాలపై పిల్లల వైద్యనిపుణులతోసంప్రదిస్తున్నామన్నారు.

ముళ్లపొదల్లో గుర్తు తెలియని మృతదేహం

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గవర జగ్గయ్యపాలెం రైల్వే క్యాబిన్‌వద్ద ముళ్ల పొదల్లో స్థానికులు గుర్తు తెలియని మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సూర్యకళ మృతదేహాన్ని పరిశీలించారు. నీలిరంగు షర్టు, నలుపు రంగు ప్యాంట్ వేసుకున్న 30 సంవత్సరాల వయసుగల యువకుడి మృతదేహం మెడ, చేతికి ఎరుపు రంగు తాడు, కుడిచేతికి కె అని టాటూ ఉందన్నారు. పాదాలు, కుడి చెయ్యి కాలిపోయినట్టు గుర్తించారు. జేబులో ఈనెల 21న కైకలూరు నుంచి దువ్వాడ వరకు ట్రైన్ టికెట్ లభించందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించారు. ఆచూకీ తెలిసిన వారు గాజువాక సీఐ 9440796014, ఎస్ఐ 9440904325 నంబర్లలో సంప్రదించాలన్నారు.

టి.నగరపాలెంలో ఉద్రిక్తత

- కుమార్తె జీవితం కోసం ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసరావు మృతదేహంతో గ్రామస్థుల ఆందోళన

భీమునిపట్నం రూరల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తన కుమార్తె జీవితం అంధకారమం కావడంతో నెల్లూరు జిల్లా కలిగిరిలో ఆత్మహత్య చేసుకున్న బొట్టా శ్రీనివాసరావు మృతదేహం శుక్రవారం అతని స్వగ్రామం టి.నగరపాలేనికి చేరుకుంది. ఇటుక బట్టీల వ్యాపారం చేసే శ్రీనివాసరావు ఆత్మహత్య స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. దీంతో అతడి కుమార్తెకు న్యాయం జరిగేవరకు మృతదేహానికి అంత్యక్రియలు చేసేది లేదంటూ ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

మండలంలోనిటి.నగరపాలేనికి చెందిన బొట్టా శ్రీనివాసరావు తన కుమార్తె యమునను నెల్లూరు జిల్లా కలిగిరికి చెందిన భార్య తరపు బంధువు చంద్రశేఖర్‌కు ఇచ్చి ఐదేళ్ల క్రితం వివాహం చేశాడు. అయితే అత్తింటి ఆరళ్లకు గురైన కుమార్తెను ఇటీవల తన స్వగ్రామం తీసుకువచ్చాడు. దీంతో కోపోద్రిక్తులైన భర్త, అత్తమామలు ఇక్కడికి వచ్చి యమున కుమారుడ్ని తమతో తీసుకువెళ్లిపోయారు.ఈ నేపథ్యంలో కలిగిరి వెళ్లిన శ్రీనివాసరావు తన కుమార్తె జీవితం గాడిన పెట్టలేకపోయాననే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతదేహాన్ని శుక్రవారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. తన జీవితం కోసం తండ్రి ప్రాణాలు వదిలేయడంతో కుమార్తె యమున గుండెలవిసేలా రోదించింది. దీంతో గ్రామస్థులంతా ఏకమై యమునను ఇబ్బందులకు గురిచేసి, ఆమె తండ్రి మృతికి కారణమైన అత్తింటివారిపై కఠినచర్యలు తీసుకునే వరకు మృతదేహాన్ని గ్రామంలోనే ఉంచుతామని ప్రతిన బూనారు. ఈ నేపథ్యంలో సీఐ బొడ్డేపల్లి సుధాకర్, ఎస్ఐ జి.హరీష్ గ్రామానికి చేరుకుని వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. యమున భర్త అక్కరమాని చంద్రశేఖర్, అత్త సూర్యకుమారిలపై చట్టప్రకారం చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు యమునఅత్తింటి పెద్దలైన అక్కరమాని రామునాయుడు, వెంకటరావు, చినబాబుతో చర్చలు జరిపారు. తండ్రి వద్ద నున్న కుమారుడ్ని నాలుగు రోజుల్లో తల్లి యమునకు అప్పగించేందుకు అంగీ కరించడంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం శ్రీనివాసరావు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.



మృతదేహం వద్ద విలపిస్తున్న కుమార్తె యమున



ఆందోళన చేస్తున్న టి.నగరపాలెం గ్రామస్థులు

మన్మోహన్‌సింగ్ మహోన్నత నాయకుడు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గాజువాక, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్‌సింగ్ మహోన్నత నాయకుడు అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలియజేస్తూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశ కీర్తి ప్రతిష్టతలు ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు గంధం వెంకటరావు, శివప్రసాద్, సింహాద్రి, సాధూరావు, రట్టి వాసు పాల్గొన్నారు.



మన్మోహన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పల్లా

విద్యుత్ చార్జీల పెంపుపై వైసీపీ నిరసన

సీతమ్మధార, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడానికి నిరసనగా వైసీపీ శుక్రవారం పోరుబాట కార్యక్రమం చేపట్టింది. ఆ పార్టీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో గురుద్వార్ కూడలి నుంచి పాదయాత్రగా వెళ్లి సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, రవీంద్రబాబు తదితరులు ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, డిప్యూటీ మేయర్, మాజీ చైర్మన్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్‌కు 9 ఫిర్యాదులు


వెంకోజీపాలెం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరానికి 9 ఫిర్యాదులు వచ్చాయని చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు తెలిపారు. సీపీలు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ రెండో జోన్‌కు 02, మూడో జోన్‌కు 1, ఆరో జోన్‌కు 3, ఏడో జోన్‌కు 2, 8వ జోన్‌కు ఒకటి వచ్చాయని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

జిల్లాకు 410 టన్నుల కందిపప్పు

విశాఖపట్నం, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బియ్యంకార్డుదారులకు జనవరిలో పంపిణీ కోసం జిల్లాకు 410 టన్నుల కందిపప్పు కేటాయించారు. ఇంకా 8,500 టన్నుల బియ్యం, 270 టన్నుల పంచదార పౌరసరఫరాల శాఖ గోదాములకు చేరింది. కార్డుదారుడికి కిలో కందిపప్పు, అరకిలో పంచదార అందించనున్నారు. జిల్లాలో 5.29 లక్షల మంది కార్డుదారులున్నారు. గత నెలలో 545 టన్నుల కందిపప్పు కేటాయించగా జిల్లాలో కొన్నిచోట్ల కార్డుదారులు కొనుగోలుచేయలేదు. దీంతో గతనెలకు స్టాకు డీలర్ల వద్ద ఉంది. ఈ నేపథ్యంలో 75 శాతం కందిపప్పు విడుదలచేశారు. వారం క్రితం వచ్చిన కందిపప్పు నాసిరకంగా ఉండడంతో వెనక్కి పంపగా తాజాగా నాణ్యమైన సరకు జిల్లాకు చేరింది.

దాబాలో గో మాంసం వంటకాలు!

నక్కపల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఒడ్డిమెట్ట వద్ద దాబాలో గో మాంసం వంటకాలను వడ్డిస్తు న్నట్టు హిందూ ధార్మిక సంస్థ ప్రతినిధుల తనిఖీల్లో బయ టపడింది. పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన యువకులు శుక్రవారం రాత్రి దాబాకు వెళ్లి బిర్యానీ ఆర్డర్ చేశారు. అందులో మాంసం ముక్కలు పెద్దవిగా వుండడంతో అనుమానం వచ్చి సిబ్బందిని ప్రశ్నించారు. పాయకరావుపేటకు చెందిన హిందూ ధార్మిక సంస్థ ప్రతినిధి ఎన్.శ్రీనుకు ఫోన్‌లో చెప్పారు. ఆయన వెంటనే రాష్ట్ర ధార్మిక పరిషత్ ప్రతినిధి కరాటే కల్యాణి, ప్రతినిధులకు సమాచారమిచ్చారు. వారంతా దాబాకు చేరుకుని, పరిశీలించి గో మాంసమేనని స్పష్టం చేశారు. నక్కపల్లి ఎస్ఐ సన్నిబాబుకు ఫిర్యాదు చేయగా ఆయన మూడు కిలోల మాంసాన్ని సీజ్ చేశారు. శనివారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పరిశీలిస్తారన్నారు.



వంటకాన్ని పరిశీలిస్తున్న కరాటే కల్యాణి

SANTOOR
సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN
అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.
మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-
CMR SHOPPING MALL The joy of life
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ
తేదీ : 05-01-2025, ఉ॥ గం.10 లకు
ముగ్గుల పోటీ జరిగే కేంద్రం :
శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, టి.పి.టి. కాలనీ, విశాఖపట్నం.
సంప్రతించవలసిన ఫోన్ నెంబర్లు :
99854 11659, 94924 52283
నిబంధనలు - ■ మహిళలు మాత్రమే పాల్గొనాలి ■ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి ■ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి ■ ముగ్గు, రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి ■ ముగ్గు వేయడానికి గరిష్ట సమయం రెండు గంటలు.
యవ్వనపు చర్మ రహస్యం





Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
SCAN & BUY
TRADE ENQUIRY : 93445 53675
Gardening Partner
ఎటువంటి పంటలకైనా క్రాఫ్ట్ వారి పెర్‌ఫెక్ట్
ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడలతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎం.ఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రారదోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.
✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రియ వ్యవసాయం ✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి ✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు.
ఆకర్షణీయమైన ఆదాయం, ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148

